


19వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర


విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

బుధవారం 22-10-2025 పేజీలు: 16


## పోలీస్ సేవలకు సెల్యూట్..

అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన సీపీ డా.శంఖబ్రత బాగ్చి









# పోలీస్ సేవలకు సెల్యూట్..

**●నేడు అమరవీరుల దినోత్సవం ●స్మృతి స్తూపం వద్ద ●విధి నిర్వహణలో ప్రాణాలు త్యాగం చేసిన పోలీసులను స్మరిస్తూ పెరేడ్●ప్రజా శాంతి కోసం,ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల కు సలాం ●పోలీస్ ఉన్నతాధికారులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు హాజరు**



(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే,అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి,భద్రతకు భరోసా ఇచ్చేది,సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్ళను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు. నిద్రాహారాలు మాని 24 గంటలు విధులు నిర్వహిస్తూన్నారు. దేశ అంతర్గత భద్రత కోసం

అసాంఘిక శక్తులతో పోరాటం చేసి ఎంతో మంది అమరులయ్యారు. విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు త్యాగాలు స్ఫూర్తిగా నేడు అక్టోబర్ 21న విశాఖ ఆర్కే బీచ్ రోడ్డు పోలీసు మెస్ దగ్గర ఉన్న అమరవీరుల స్మృతి చిహ్నం వద్ద పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. 21న మంగళవారం ఉదయం 8 గంటలకు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పోలీసులు పెరేడ్ నిర్వహించారు.ముఖ్య అతిధిగా హాజరైన సీపీ డా.శంఖబ్రత బాగ్చి అమరవీరులకు నివాళులు అర్పిస్తూ పోలీసు అధికారులు అమరవీరుల స్థూపం ఎదుట పుష్పగుచ్చాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిముషాలు పాటు మౌనం పాటించారు.ఈ కార్యక్రమకు ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ జిల్లా న్యాయమూర్తి,రైల్వే డిఆర్ఎం మరియు సీనియర్ పోలీస్ అధికారులు,రిటైర్డ్ అధికారులు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కు హాజరై నివాళు లు అర్పించారు.

**పోలీసుల త్యాగాల స్ఫూర్తిగా అమరవీరుల దినోత్సవం...సీపీ డా.శంఖబ్రత బాగ్చి**

ఈఏడాది దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేశారని మనకు సమాచారం.వారి కుటుంబాల త్యాగం, ఓర్పు, సేవాభావం మన అందరికీ ప్రేరణ. అమరవీరుల ఆత్మలకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు దేవుడే ధైర్యం ప్రసాదించాలని నేను మనసారా ప్రార్థిస్తున్నాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ బోలోపేతానికి సిబ్బంది సంక్షేమానికి విశేష ప్రాధాన్యత ఇస్తుంది. పోలీస్ స్టేషన్లో ఆధునీకరణ,సిసి టివి నెట్వర్క్ విస్తరణ, మహిళల రక్షణ కొరకు శక్తి యాప్, పెట్రోలింగ్ వాహనాలు, సైబర్ క్రైమ్ కంట్రోలింగ్ యూనిట్స్, డ్రగ్ ఫ్రీ స్టేట్ ఉద్యమం, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలు వంటి విన్నూతనా పథకాలు రాష్ట్రంలో అమలు అవుతున్నాయి.సిబ్బంది సంక్షేమం కోసం హౌసింగ్ హెల్త్ స్కీములు, పోలీస్ హాస్టల్స్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్, స్పోర్ట్స్ అండ్ వెల్నెస్ కార్యక్రమాల అభివృద్ధి చర్యలు చేపట్టబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో సాంకేతిక ఆధారిత పోలీసింగ్ వైపు అడుగులేస్తుంది. స్మార్ట్ పోలీసింగ్ , డిజిటల్ ఇన్వెస్టిగేషన్ సిస్టమ్, ఈ-ఆఫీస్, మానిటరింగ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నూతన చర్యలు చేపట్టబడ్డాయి. పోలీసుల విధులో భాగంగా ప్రజా సేవలో సమాజంలో అసాంఘిక శక్తులతో ధైర్య సాహసాలతో పోరాడుతూ అశువుల బాసిన పోలీసు వీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకోవడానికి ఒక ప్రధాన కారణం ఉంది.1959 అక్టోబర్ 21 న హిమాలయాలోని లడక్ ప్రాంతం అఖాసాయి చిన్ దగ్గర 15 వేల నుండి 16 వేల అడుగుల ఎత్తులో 10 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు సాధారణ విధులు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో చైనా దేశానికి చెందిన జవాన్లు భారత భూ బాగంలోకి ప్రవేశించారు. వారిని సీఆర్పీఎఫ్ పోలీసులు అడ్డుకొని ధైర్యంగా పోరాడారు.



అయితే చైనా జవాన్లు మన భూ బాగంలోకి ప్రవేశించి వారిని బలి తీసుకున్నారు. అలా ప్రాణ త్యాగం చేసిన పోలీసుల అమరవీరుల స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 న పోలీసు అమరవీరుల స్మృతి దినం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. పోలీసుల విధుల్లో ఎన్ని కష్టనష్టాలు ఎదురైనప్పటికి వాటిని ఎదుర్కొని సంతృప్తికరమైన, సేవ పూరితమైన విధులు అందించడానికి అమరవీరుల స్మృతి దినం ఒక స్ఫూర్తిగా నిలుస్తుంది.రాష్ట్రంలో పోలీసు శాఖ విధుల నిర్వహణలో సాధించింది.దేశంలోనే అత్యుత్తమ శాఖగా గుర్తింపు పొందింది. నేర నియంత్రణ,నేర పరిశోధన,నేరస్తులు గుర్తించడంలో నూతన ఆధునిక పద్ధతులు టెక్నాలజీ ఉపయోగిస్తూ ప్రజా సేవలో ముందు అడుగులో ఉంది.ప్రశంసలకు పొంగిపోకుండా,విమర్శలకు నెరవకుండా ఎటువంటి సవాళ్ళుకైనా సిద్ధంగా ఉంటూ దేశంలోనే అత్యుత్తమ పోలీసు దళం గా పేరు నిలుపుకుంది. శాంతి భద్రతల పరిరక్షణలో అసాంఘిక శక్తులతో ఆలుపులేని పోరాటం చేస్తూ ఎన్నో త్యాగాలు పోలీసు శాఖ చేస్తున్నది. చివరకు కుటుంబానికి దూరమై పోలీసులు దేశం,రాష్ట్ర సంక్షేమానికి తమ జీవితాన్ని పణంగా పెట్టి అమరలవుతున్నారు.

# ప్రాణాలు తీసిన అతివేగం..

- **ఇద్దరు యువకుల మృతి**
- **ఒకరికి తీవ్ర గాయాలు**
- **కేసు నమోదు చేసిన పోలీసులు**

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)



దీపావళి రోజున సరదాగా బీచ్ కి వెళ్లి స్నేహితులతో గడుపుదామని భావించిన యువకులకు అదే చివరి ప్రయాణం అయింది. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడకక్కడే మృతిచెందగా, మరొక యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. సరదాగా గడపాలనే వీరి ప్రయత్నం విషాదంగా ముగిసింది. దీపావళి రోజున అర్ధరాత్రి గాజువాకలో ఈ సంఘటన చోటుచేసుకుంది. కూర్మన్నపాలెం నుంచి సుమారు 12 మంది ఒక బ్యాచ్ గా తయారై బీచ్ కి వెళ్ధామని నిర్ణయం తీసుకున్నారు. అనుకున్నట్లుగానే అందరూ తమ బైక్ల మీద బయలుదేరారు. అప్పటికే వారు పూర్తిగా మద్యం సేవించి ఉన్నారు. అందులో కొందరు హెల్మెట్లు కూడా ధరించలేదు. వీరుల కొందరు ట్రిపుల్ రైడింగ్ కూడా చేయడం మొదలెట్టారు. మద్యం మత్తులో ఉన్న వీరు అతివేగంగా తమ వాహనాలను అడుగుతూ కేకలు వేస్తూ, అరుపులతో రోడ్లమీద హడావిడి చేశారు. వీరి హల్చల్ చూసి ఇతర వాహనదారులు భయానికి గురయ్యారు. కొందరు వాహనదారులు వేగం తగ్గించి ప్రయాణించండి, జాగ్రత్త అంటూ వీరిని హెచ్చరించారు. మద్యం మత్తులో ఉన్న ఈ యువకులు ఎవరి మాట వినలేదు. తమ వాహనాలను వేగంగా నడుపుతూ ఒకరిని ఒకరు ఓవర్టేక్ చేసుకుంటూ వెళ్ళసాగారు. కూర్మన్నపాలెం దగ్గర బయలుదేరిన మీరు సరిగ్గా గాజువాక వచ్చే సమయానికి ప్రమాదానికి గురయ్యారు. త్రిబుల్ రైడింగ్ తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ డివైడర్ను ఢీకొట్టడంతో అజయ్, మనోజ్ అనే ఇద్దరు యువకులు అక్కడకక్కడే మృతి చెందారు.

మధు అనే మరో యువకుడు చేతికి తీవ్రంగా గాయమైంది. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు.

**అతివేగం ప్రాణాలను తీస్తుంది..**

అతివేగం ప్రాణాలను తీస్తుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. గాజువాకలో దీపావళి అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరో యువకుడు గాయపడిన ఘటన అతి వేగం వల్ల జరిగిందని చెప్పారు.

అది కూడా మద్యం సేవించి వాహనాలు నడపడం నిబంధనలకు విరుద్ధమని అలాగే ఎవరూ కూడా హెల్మెట్లు ధరించలేదని ఇలా వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికైనా యువత మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హితవు పలికారు. తప్పకుండా అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెప్పారు.



# చంద్రంపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జికి గ్రీన్ సిగ్నేల్



(మధురవాడ : మేజర్ న్యూస్)

మధురవాడ చంద్రంపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎట్టకేలకు ఆమోదం పొందింది. జీవీఎంసీ కౌన్సిల్లో రూ.3.23 కోట్ల నిధులు మంజూరు కాగా, ఇంజినీరింగ్ అధికారులు టెండర్లు కూడా పిలిచారు. చంద్రంపాలెం స్కూల్కు హైవే దాటి వెళ్లే ప్రయత్నంలో విద్యార్థులు సహా అనేకమంది పాదచారులు ప్రమాదాల బారిన పడడంతో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవ తీసుకుని ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు చేయించారు.

అయితే బ్రిడ్జి నిర్మాణం వల్ల అదే మార్గంలో ప్రతిపాదించిన మెట్రో రైలు ఇబ్బంది తలెత్తుతుందని ఆ ప్రాజెక్టు అధికారులు మొదట్లో అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై గంటా శ్రీనివాసరావు మెట్రో ఎండీ రామకృష్ణారెడ్డికి సమస్య తీవ్రత వివరించారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి కంటే ఎత్తులో మెట్రో డిజైన్ చేయవచ్చని రామకృష్ణారెడ్డికి చెప్పడంతో అందుకు అనుగుణంగానే మెట్రో డిజైన్ ను ఖరారు చేసినట్టు జీవీఎంసీ ఇంజినీరింగ్ విభాగానికి తెలియజేశారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోవడంతో విద్యార్థులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# శాసన సభ ప్రొసీడింగ్స్ పై అతిథి ఉపన్యాసం




**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** పాలిటిక్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో శాసన సభ విధులు, విధానాలు అనే అంశంపై అతిథి ఉపన్యాసం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా ,ఏపీ స్టేట్ లెజిస్లేటివ్ డిప్యూటీ సెక్రటరీ కె. రాజ్ కుమార్ హాజరై ప్రసంగించారు. ప్రభుత్వం తీసుకునే విధాన నిర్ణయాలలో ప్రజల భాగస్వామ్యంతో పాటు పారదర్శకత తప్పకుండా ఉండాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో జరిగే తీర్మానాలు బడ్జెట్ నిర్మాణాలు విధాన నిర్ణయాలు, శాసనసభ ప్రొసీడింగ్స్ జరిగే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. విధాన నిర్ణయాల రూపకల్పనలో జరిగే వివిధ దశలను సోదాహరణంగా వివరించారు. జీరో అవర్ యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. అసెంబ్లీలో లేవనెత్తే ప్రశ్నలలో కొన్ని నక్షత్ర ప్రశ్నలు ఉంటాయని వాటికి సంబంధిత మంత్రులు మౌకికంగా జవాబు ఇస్తారని, నక్షత్రం లేని ప్రశ్నలకు రాతపూర్వకమైన జవాబులు ఇస్తారని తెలియజేశారు. తాను రోజుకు లైబ్రరీలో 10 గంటలకు పైగా సమయం కేటాయించేవాడినని అందువల్ల గ్రూప్ వన్ పరీక్షలో విజయం సాధించానని పేర్కొన్నారు .వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పలు సూచనలు చేశారు. తాను ఈ స్థాయిలో ఉన్నానంటే ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్లు కారణమని పేర్కొన్నారు. మన లక్ష్యం సాధించాలంటే తప్పకుండా నిరంతరం శ్రమ పడాలని తెలియజేశారు. ఉద్యోగం వచ్చేంతవరకు విద్యార్థులు పుస్తకాలతోనే కుస్తీపడాలని సూచించారు. ఆత్మవిశ్వాసంతో పటిష్టంగా ప్రణాళిక వేసుకుని చదవాలని చెప్పారు. అనంతరం విద్యార్థులు అడిగిన సందేహాలకు జవాబు ఇచ్చారు. తర్వాత ఆయనను బోధనా సిబ్బంది , విద్యార్థులు శాలువా కప్పి మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి విభాగాధిపతి ప్రొఫెసర్ పేటేటి ప్రేమానందం అధ్యక్షత వహించి స్వాగతోపన్యాసం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సహాచార్యులు డా. సత్యనారాయణ, డా.హరీష్, డా. రత్న రాజు, టీటీఏలు డా.నాగరాజు, డా.పీవీరామ్, డా.ప్రియాంక, డా. రంగనాథ రాయ్ , డా.దంతేశ్వరావు, స్కాలర్స్, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# అడవివరంలో అంత గోల్మాల్

**- దేవస్థాన భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు**

**- టిడిఆర్లు,ఎల్ఆర్సిలు లేకుండా పదుల సంఖ్యలో నిర్మాణాలు**



**విశాఖపట్నం, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** మహామహానగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక 8వవిభాగం 98వ వార్డు అడవివరం పలు నిర్మాణాలపై ప్రజలు ప్రజా సంఘాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు రోడ్డు విస్తరణలో భాగంగా దేవస్థానం ఇచ్చిన అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతూ టిడిఆర్లు ఉన్నాయంటూ,లేని కొత్త కొత్త ఎల్ఆర్సీలను తెరపైకి తెస్తూ నిర్మాణాలు జరిపారని, అనేకమైన దేవస్థానంకు సంబంధించిన భూములు అన్యాక్రాంతమై పోయాయని దేవస్థానం ఈవో,టౌన్ ప్లానింగ్ అధికారులపై పలు అభియోగాలు ఉన్నాయి ఇక్కడ జరిగిన నిర్మాణాలకు ఏ విధముగా అనుమతులు ఇచ్చారు టిడిఆర్లు లేనప్పుడు ఎల్ఆర్సీలు టిడిఆర్ ఎలా ఉపయోగ పడింది,ఇచ్చిన ఎల్ఆర్సీలు ఖచ్చితమైనవ అన్న ప్రశ్నలకు దేవస్థానం ఈవో, సమాధానం చెప్పాలంటూ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, ప్లానింగ్ అధికారులు సర్వేర్లు రిపోర్టులు ఆధారంగా ఇచ్చిన ప్లాన్లో ఎంతవరకు ప్రభుత్వ నియమ నిబంధనలను జీవోలను అతిక్రమించ కుండా ఇచ్చారన్న సంగతి ప్రజలకు తెలియ పరచాలని ప్లానింగ్ అధికారులు ప్రజలు సమాధానం చెప్పి తీరాలని స్థానికులు అధికారులను నిలదీస్తున్నారు కొద్ది కాలం క్రితం అడవి వరం ప్రాంతంలో రోడ్డు విస్తరణ జరగడంతో రేనోవేషన్, నిర్మాణాలు చేసుకునేందుకు అనుమతులు ఇచ్చారు దేవస్థానం అధికారులు అయితే ఇక్కడ టిడిఆర్లు ఇచ్చారంటూ బహులంతస్థుల నిర్మాణాలను వాణిజ్య సముదాయాలుగా కొనసాగిస్తున్నారు వాస్తవానికి టిడిఆర్లు ప్రభుత్వం ఇంత వరకు వీరికి ఇవ్వలేదు రద్దు చేసింది, అయినప్పటికీ ఇక్కడ బహు అంతస్తు నిర్మాణం జరగడం వెనకాల అధికారులు హస్తము ఉందని బాహాటంగానే తెలుస్తుంది దేవస్థానం అరెనోవేషన్కి ఇచ్చిన అనుమతులను బేకాతరు చేస్తూ బహుళ అంతస్తుల వాణిజ్య సముదాయాలను కల్యాణ మండపాలను నిర్మిస్తూ ఉన్నారు. ఎల్ఆర్సిలు,టిడిఆర్లు లేనప్పటికీని కొత్త కొత్త ఎల్లార్సీలు పుట్టిస్తూ పట్టణ ప్రణాళిక విభాగంలో నుండి అనుమతులు తెచ్చుకుంటున్నారు అయితే ఇక్కడ సదరు ఎల్టిపిలు సర్వేర్లు ప్రణాళిక విభాగం,దేవస్థానం అధికారు అక్రమ నిర్మాణదారులకు పూర్తి సహకాయ సహకారలంధిస్తూ దేవస్థానంకు చెందిన భూములను అన్యాక్రాంతం చేయడంలో దేవస్థాన అధికారులు ప్లానింగ్ అధికారులు సర్వేర్లు పూర్తిగా ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కుతూ నిర్మాణాలకు సహకరించారు. రేనోవేషన్ కి మాత్రమే చేసుకునే వెసులుబాటు కల్పిస్తూ దేవస్థానం ఇచ్చిన అనుమతులను ప్రజలకు తెలియకుండా చేస్తూ బహులంతస్తుల వాణిద్య నిర్మాణాలు జరుపుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టుకున్నారు. ఈ నిర్మాణాలపై దేవస్థానం ఈవో ఇంతవరకు నోరు మెదపలేదు టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తి సహాయసహకారాలు అక్రమ నిర్మాణదారులకు అందించారు ప్రజలకున్న అనుమానాలపై నివృత్తి చేస్తూ ఇంతవరకు ఏ అధికారులు ఎటువంటి సమాధానం ఇవ్వలేదు. ఇప్పటికైనా ఎండోమెంట్ అధికారులు జిల్లా కలెక్టర్ జీవీఎంసీ కమిషనర్ జోనల్ కార్యాలయం 8వ పట్టణ విభాగం అడవివరం 98వ వార్డులో పదుల సంఖ్యలో జరుగుతున్న పలు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సహకరించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు స్థానికులు కలెక్టర్ ను జీవీఎంసీ కమిషనర్ ను డిమాండ్ చేస్తున్నారు. కథనం కొనసాగింపు ఉంది

# ఘనంగా ప్రారంభమైన డివిజన్ స్థాయి క్రీడా పోటీలు



**ఆనందపురం, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డివిజన్ స్థాయి క్రీడా పోటీలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆర్జెడి కె.విజయ్ భాస్కర్ ఏపీసీ జే. చంద్రశేఖర్, స్థానిక సీఐ సి.హెచ్. వాసు నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని చెప్పారు . క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. జరిగిన పోటీల్లో బాలికల విభాగంలో కబడ్డీ, చెస్, యోగా, కోకో, వాలీబాల్, రన్నింగ్, షటిల్ తదితర క్రీడల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహమూర్తి, ప్రసాద్, బుజ్జి తదితరులు వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోటీలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ గంగరాజు, పిడి అసోసియేషన్ ప్రతినిధులు లలిత్ కుమార్, రవి పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో భీమిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి, ఎస్ఎంసి చైర్మన్ బంటుబిల్లి లక్ష్మి, ఎంపీటీసీ కొట్యాడ రమాదేవి, రెడ్డి బాబు, కొట్యాడ సత్యమూర్తి, చందక సూరిబాబు, భాస్కర్ రావు, ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మునిగిన జిల్లా అన్ రేటెడ్ చెస్ టోర్నమెంట్




**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 21, మేజర్‌న్యూన్:** విశాఖ జిల్లా అన్ రేటెడ్ చెన్ టోర్నమెంట్ విజయ వంతంగా ముగిసింది. ఆదిత్య చెన్ అకాడమి ఆధ్వర్యంలో ఎల్ విశాఖ చెన్ చెన్ అసోసియే స్టేషన్, ఆంధ్ర చెన్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏడు రౌండ్లలో 151 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. టాప్ తీ లో భానుచరణ్, ప్రథమ స్థానం, ఆహిల్ మహమ్మద్ ద్వితీ య స్థానం, సిద్దార్థ్ మూడవ స్థానంలో నిల్చారు. వీటితో పాటు అండర్ 7, అండర్ 11, అండర్ 15 విభాగాల్లో పోటీలు నిర్వపించారు. ఈ క్రీడాకారులు కూడా ట్రోఫీ లును అదనపు డివ్యూ ట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్ కుమార్ అందించినట్లు ఆల్ విశాఖ చెన్ అసోసియేషన్ కార్యదర్శి ఎన్ మణికంట రావు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర చెన్ అసోసియేషన్ అధ్యక్షు లు ఏ నురేష్ నరసిశిహంరావు, ఎం రామకృష్ణ తదితరులు పా ల్గొన్నారు.

# ఎముకల వ్యాధిపై నేడు జిమ్సర్ ఉచిత వైద్య శిబిరం



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 21, మేజర్‌న్యూన్:** ఆస్టియ్రొఫోరోసిస్ గా వైద్యపరిభాషలో పిలిచే ఎముకల వ్యాధిపై గీతం ఆసుపత్రి జిమ్సర్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి ఆర్థోపెడిక్ విభాగం అధిపతి డాక్టర్ హరీష్ తెలిపారు. ఆస్టియ్రొఫోసిస్ వ్యాధి కారణంగా ఎముకలు బలహీనపడి పెళుసుగా మారి విరిగిపోతాయని, వైద్యులను సకారంలో సంప్రదించడం ద్వారా వ్యాధి తీవ్రత పెరగకుండా చూడవచ్చునని ఆయన వెల్లడించారు.ప్రపంచ ఆస్టియ్రొఫోరోసిస్ దినోత్సవ సందర్భంగా గీతం ఆసుపత్రి లోని తమ విభాగంలతో పాటు నగరంలోని పెదజాలరి పేటలో గల పట్టణ ఆరోగ్య కేంద్రంలోనూ ఉచితంగా ఎముకల కు ఉచిత పటుత్వ పరీక్షలు (బోన్ మినరల్ డెన్సిటీ) పరీక్షలు నిర్వహివ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ సధుపాయాన్ని ఉపయ్తొగించుకోవలసిందిగా కోరారు.

# ఆంధ్ర విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో ఘనంగా దీపావళి వేడుకలు విద్యార్థులలో వెల్లివిరిసిన సోదరభావం

**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** ఏ యూ ప్రాంగణంలో దీపావళి పండుగ సందర్భంగా విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. క్యాంపస్‌లో నెలకొన్న పండుగ వాతావరణం, విద్యార్థుల మధ్య నెలకొన్న పరస్పర సహకారం, సోదర భావనలకు నిదర్శనంగా నిలిచింది. విద్యార్థులు రంగురంగుల రంగవల్లులను తీర్చిదిద్ది, దీపాలతో, బాణాసంచాతో క్యాంపస్‌ను అలంకరించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఆహ్లాదకరమైన వాతావరణం, ఉల్లాసంగా గడిపిన క్షణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పండుగను పురస్కరించుకుని విద్యార్థుల భోజనశాలలలో మెస్సులలో ప్రత్యేక వంటకాలు ఏర్పాటు చేశారు, ఇది విద్యార్థులలో మరింత ఆనందాన్ని నింపింది. సౌభ్రాతృత్వానికి నిదర్శనం గా ఈ వేడుకలు జరిగాయి. విద్యార్థులందరూ కలిసిమెలిసి పండుగను జరుపుకోవడం, వారి మధ్య గల సోదరభావం, ఐక్యతను చాటింది. క్యాంపస్ పరిసరాలు పండుగ వాతావరణంతో ఉల్లాసంగా కనిపించాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం అధికారులు విద్యార్థులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థుల జీవితంలో ఇలాంటి వేడుకలు సాంస్కృతిక అనుబంధాలను, సామాజిక బాధ్యతలను పెంచుతాయని పేర్కొన్నారు.




## కాళికాదేవికి అమావాస్య ప్రత్యేక పూజలు



**పూసపాటిరేగ, అక్టోబర్ 20, మేజర్ న్యూస్ :** మండలంలోని కుమిలి ద్వాదశ దేవాలయంలో వెంచేసి ఉన్న కాళికాదేవి అమ్మవారి ప్రత్యేక అమావాస్య పూజలు మంగళవారం ఘనంగా జరిగాయి. అమ్మవారికి వివిధ వర్ణాలతో కూడిన జలాభిషేకాలను ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మపల్లి కామేశ్వర శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. పంచామృతాలతో కూడిన అభిషేకాలను నిర్వహించారు. అమ్మవారికి దేవి ఖడ్గమాలతో పాటు లలితా సహస్ర నామాలతో కూడిన కుంకుమ పూజలను నిర్వహించగా ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## నగర క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలి

– నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 21, మేజర్ న్యూస్ :** నగర క్రమబద్ధీకరణకు అవసరమైన చర్యలను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రణాళిక అధికారులకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈ మేరకు ఆయన ఛాంబర్ లో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర క్రమబద్ధీకరణకు మరిన్ని చర్యలు తీసుకోవాలని చెప్పారు. కోర్టు కేసులు త్వరగా పరిష్కారమయ్యే విధంగా చొరవ చూపాలని ప్రణాళిక అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు హరిబాబు, రమణమూర్తి, టిపిఓ అప్పలరాజు, టిపిఎస్ అనిత పాల్గొన్నారు.

## నేడు విజయనగరంలో జాబ్ మేళా : కమిషనర్ జయరాం



**నెల్లిమర్ల, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ :** విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల మెసానిక్ టెంపుల్‌లో బుధవారం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు నెల్లిమర్ల నగరపంచాయతీ కమిషనర్ టి.జయరాం వెల్లడించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మెప్మా, ఎన్ఐపియుఎన్ఎ సంస్థల భాగస్వామ్యంతో ఉదయం 8 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు చెప్పారు. నగరపంచాయతీ పరిధిలోని నిరుద్యోగ యువత అర్హతగల పత్రాలతో హాజరు కావాలని సూచించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షుడిగా కెల్ల సురేష్



**గుర్ల, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ :** వైయస్సార్ పార్టీ జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షుడిగా గుర్ల మండలం కెల్ల గ్రామానికి చెందిన కెల్ల సురేష్ నియామకమైనట్లు పార్టీ అధిష్టానం నుండి సమాచారం అందినట్లు ఆయన తెలిపారు.వైస్సార్సీపీ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీలో పలు విభాగాల్లో కొత్త నియామకాలు చేపట్టడం జరిగిందని అందులో కెల్ల గ్రమానికి చెందిన కెల్ల సురేష్ నియమిస్తూ పార్టీ అధిష్టానం ప్రకటన విడుదలలో నా పేరు ఉండడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.శాసనమండలి సభ్యులు బొత్స సత్యనారాయణ, జిల్లా పరిష చైర్మన్ చిన్న శ్రీను, మాజీ ఎంపీ బెల్లం చంద్రశేఖర్ కృషితో నాకు ఈ పదవి వచ్చిందని వారికి ఎనలేని కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.పెద్దలు నా మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అనుగుణంగా పార్టీ లక్ష్యాలను ప్రజలకు తీసుకెళ్లి గ్రామస్థాయిలో బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.గతంలో చీపురుపల్లి నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షుడిగా చేశానని కృషి ఫలితంగా మరలా నాకు ఈ బాధ్యతలు అప్పగించడంతో పార్టీ బలోపేతమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా మండల వైఎస్ఆర్ పార్టీ ముఖ్య నేతలుకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థి దశ నుండే క్రీడలు అవసరం

– డివిజన్ స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్సీ గాదే – ఉత్సాహంగా జరిగిన 11మండలాల వాలీబాల్ పోటీలు

– ఇదే వేదికలో నేడు జిల్లాస్థాయి ఎంపికలు





**భోగాపురం, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ నుండే క్రీడల్లో నైపుణ్యాన్ని కనపరిచేలా వారిని తీర్చిదిద్దేందుకు వ్యాయామ ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు అన్నారు. మంగళవారం భోగాపురం ఉన్నత పాఠశాలలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విజయనగరం డివిజన్ స్థాయి అందర్ -17 బాల బాలికల వాలీబాల్ పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ ఎంపికలలో డివిజన్లో ఉన్న 11 మండలాల నుంచి విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నట్లు భోగాపురం మండల క్రీడా కోఆర్డినేటర్ ఎస్ నాగన్న, చిన్నారి తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన క్రీడాకారులను, వ్యాయామ ఉపాధ్యాయులను ఎమ్మెల్సీ పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం క్రీడా పోటీలను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ ఎంపికలో బాగా రాణించి జిల్లా, రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ వెంకటరమణ, ఎంఈఓ లు రమణమూర్తి, చంద్రమౌళి, పడాల చంద్రశేఖర్ తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రమశిక్షణ సత్ప్రవర్తన అవసరం

– గౌతం హైస్కూల్ విద్యార్థులకు ఎంఈఓ సూచన




**తెర్లాం, అక్టోబరు 21, మేజర్ న్యూస్ :** విద్యార్థులలో క్రమ శిక్షణ సత్ప్రవర్తన అవసరం అని అందుకు ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలి అని మండల విద్యా శాఖాధికారి జె.త్రినాథ రావు అన్నారు. మంగళ వారం స్థానిక గౌతం హైస్కూలు పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రార్థన పరిశీలించారు. విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందేలా ప్రతీ రోజు ఏదైనా తెలుగు పద్యం గాని మంచి మాటలు గాని లేదా సూక్తి గాని ప్రార్థనలో చెప్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. స్కూలు చదుతువుతున్న విద్యార్థులందరికీ అప్పర్ నంబర్స్ ఉండేలా తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు త్రాగునీరు మరుగుదొడ్ల నిర్వహణ ను పరిశీలించి సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పిల్లలు హాజరు పట్టిలను పరిశీలించి యు డైస్ ప్రకారం విద్యార్థుల నమోదు సరి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల అడ్మిషన్ రిజిస్టర్ ఉపాధ్యాయుల హాజరు పట్టీలను పరిశీలించి తగు సూచనలు చేశారు. విద్యార్థుల సెక్యూర్టీ విషయమై తగు శ్రద్ధ వహించాలని స్కూల్ బస్ ల కండిషన్ భద్రంగా ఉండేలా నిరంతరం పరిశీలిస్తూ పండాలని ఆదేశించారు. 10వ తరగతి విద్యార్థుల APAAR నంబర్స్ పెండింగ్ లేకుండా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన వెంట స్కూల్ యాజమాన్యం వారు రావిపల్లి వెంకట రమణ మూర్తి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ :** బొబ్బిలి నియోజకవర్గం పరిధిలోని ప్రజల ఆరోగ్యసమస్యలు, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం ను ఎమ్మెల్యే బేబినాయన మంగళవారం చెక్కలను కోటలో పంపిణీ చేశారు. ఈ మేరకు బేతనపల్లి దేవకి కి లిరూ4,00,00, చింతాడ సత్య ప్రకాష్ రూ1,50,000, బాగాది పోలయ్య రూ. 2,00,000, శిరికి సతీష్ కుమార్‌కి రూ3,00,000, సుంకర సాత్వికకి రూ1,00,000లో చెక్కులను అందజేశారు.







# కొత్తపోలవలసలో కోటి సంతకాల సేకరణ



నరసన్నపేట, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండలం కొత్తపోలవలస గ్రామంలో కొత్తపోలవలస – లుకలాం – ముసిడిగట్టు క్లస్టర్ పరిధి రచ్చబండ (కార్యకర్తలతో కృష్ణచైతన్య) కార్యక్రమం లో కార్యక్రమం లో పాల్గొన్న యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య . ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి నాయకులు , ప్రజలు , విద్యార్థులు స్వచ్ఛందంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని తీసుకున్న నిర్ణయాన్ని తిప్పికొట్టాలని అన్నారు . పార్టీలో కార్యకర్తలకు పెద్ద పేట వేసి రాబోయే మన ప్రభుత్వం లో కార్యకర్తల ద్వారా పాలన చేస్తామని హామీ ఇచ్చారు . గ్రామ కమిటీలు త్వరగతిన పూర్తిచేసి కేంద్ర కార్యాలయం కి పంపించాలని కోరారు . కార్యకర్తలకు కూటమి నాయకుల ద్వారా గాని అధికారులు ద్వారా గాని ఎలాంటి అన్యాయం జరిగిన , ఆక్రమణ జరిగిన డిజిటల్ బుక్ లో నమోదు చేయాలని సూచించారు .ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆరంగి మురళిధర్ జెడ్పీటీసీ చింతు రామారావు రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజాపు అప్పన్న, మండల అధ్యక్షులు లుకలాపు రవి, రాష్ట్ర రైతు కార్యదర్శి కనపల శేఖర్ రావు, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు, నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు బగ్గు రమణయ్య,వైస్ ఎంపీపీ చింతల వెంకటరమణ , జిల్లా %ాజ% సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు,మండల యూత్ అధ్యక్షులు బుడ్డల రాజశేఖర్,మండల రైతు విభాగ అధ్యక్షులు వాకముల్ల చక్రధర్, మండల పంచాయతీ రాజ్ అధ్యక్షులు యాబాజీ రమేష్, మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు,మండల గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు దుల్ల రమణ, మండల వాలంటీర్ సెల్ అధ్యక్షులు బద్ద శ్రీను,రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి కనపల అరవింద్ , మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు, మండల కార్యదర్శి చింతల సత్యం ,సర్పంచ్లు సేనాపతి శ్రీనివాస్ , ఎంపిటిసి కోట జోగినాయుడు ,బార్ల వేణు,మండల యూత్ ఉప అధ్యక్షులు తోట భార్గవ్, బగ్గ సతీష్ , గొల్లంగి మహేష్ , సబ్బ పోలినాయుడు, బగ్గు సింహాచలం ,గొల్లంగి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి వైఫల్యాలు ప్రజలకు తెలియజేయాలి



నరసన్నపేట, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్: ఉత్తరాంధ్ర వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో విశాఖపట్నం ఎండాడ వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గాల యువత అధ్యక్షులు సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర యువత వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ శాసనసభ్యులు అదీప్ రాజు మాట్లాడుతూ అన్ని నియోజకవర్గాలలో మండల గ్రామ స్థాయిలో యువత కమిటీలను త్వరతగతిన నియమించాలని సూచించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను అక్రమాలును దౌర్జన్యాలను దోపిడీ ని ప్రభుత్వ పథకాలు వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ అందించిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు తెలియజేయలన్నారు. 2029 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఎన్నిక అయ్యేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువత వైస్ ప్రెసిడెంట్ మెంటాడ. స్వరూప్, జిల్లా యువత అధ్యక్షులు మార్పు వృద్విరాజ్ , నరసన్నపేట నియోజకవర్గం యువత అధ్యక్షులు దండి జయప్రకాశ్ అన్ని జిల్లాల, నియోజకవర్గాల యువత అధ్యక్షులు పాల్గొన్నారు.

## సాయి సూర్య క్రాకర్స్ షాపులో దౌర్జన్యం పై కేసు నమోద

కొత్తూరు, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్: కొత్తూరు మండలం మాతల గ్రామం లో గల శ్రీ సాయి సూర్య రంగా ఎంటర్ ప్రైజస్ ఫైర్ క్రాకర్స్ షాపు లో సోమవారం మాతల కాలనీ కి చెందిన ఇరుజల మురళి, ముప్పిడి శంకర్ ,తోట రామశంకర్ అనే ముగ్గురు వ్యక్తులు గొడవ చేశారన్న పిర్యాదు పై కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ చింతాడ ప్రసాదరావు తెలియజేశారు.ముగ్గురు వ్యక్తులు గొడవ చేయాలనే ఉద్దేశ్యం తో షాపు లోనికిఅక్రమం గా ప్రవేశించి షాపువారితో గొడవ పడి కొట్టరని ఆయన వెల్లడించారు.షాపులో ఉన్న జ్యోతిరంజన్ పట్నాయిక్ పై దాడి చేశారని, పట్నాయిక్ ఇచ్చిన పిర్యాదు పై కేసునమోదు చేసినట్లు తెలిపారు. గొడవ జరుగుతుందని పోలీస్ స్టేషన్ కు 112 కాల్ రాగానే హెడ్ కానిస్టేబుల్ తిరుపతిరావు, హెూం గార్డు ను సంఘటనా స్థలానికి పంపించగా ముగ్గురు వ్యక్తులు విధుల్లో ఉన్న పోలీసుల పై దౌర్జన్యం చేశారని, వీరి పై మరో కేసు నమోదు చేసినట్లు సి ఐ తెలిపారు. దర్యాప్తు అనంతరం వీరిని కోర్టుకు రిమాండ్ తరలించనున్నట్లు ఆయన వెల్లడించారు.

## ప్రభుత్వ స్థలం ఆక్రమణ పిర్యాదు పై రెవిన్యూ దర్యాప్తు

కొత్తూరు, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్: కొత్తూరు మండలం మెట్టూరు బిట్ వన్ పంచాయతీ పరిధి లో జిరాయత్తు భూమితో పాటు ప్రభుత్వ స్థలం ఆక్రమించుకొని లేవుట్ వేశారని, ప్రజా పిర్యాదు లలో బూర్లె శ్రీనివాసరావు చేసిన పిర్యాదు పై మెట్టూరు బిట్ వన్ సచివాలయ ఉద్యోగులు దర్యాప్తు నిర్వహించారు. ఆక్రమణ దారులు దర్యాప్తు నకు హాజరు కావాలని సచివాలయ సర్వేయర్ రంజిత నోటీస్ జారీ చేశారు. జిరాయత్తు లో ఎంత ప్రభుత్వ భూమి ఆక్రమిచుకొన్నారో సచివాలయం సర్వేయర్ కొలతలు వేసి సర్వే చేశారు.సర్వే నంబర్ 391/1 ,మరియు 394/1, వంశధారవరద కాలువ నిమిత్తం 394/10 ,392/5బి ఎక్వైర్ చేసిన భూమి సరిహద్దులు గుర్తిస్తామని అందువల్ల మీదగ్గర ఉన్న డాక్యుమెంట్లు తో హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు.



# శ్రీకాకుళం రిమ్స్‌ను మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతాం

: మంత్రి అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని (రిమ్స్) అన్ని వసతులతో కూడిన మోడల్ హాస్పిటల్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో విద్య, వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని స్పష్టం చేసిన ఆయన, రిమ్స్‌లో మెరుగైన సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. మంగళవారం ఆసుపత్రిని తనిఖీ చేసిన మంత్రి, తొలుత ఓపీ విభాగానికి వెళ్లి రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ పథకంలో భాగంగా ఓపీలో రోగుల వేచి ఉండే సమయాన్ని తగ్గించడానికి ఉద్దేశించిన ట్యాబ్‌లను సిబ్బందికి పంపిణీ చేశారు. అనంతరం, ఇంటెన్సివ్ కేర్ విభాగాన్ని, గైనిక్ విభాగాన్ని సందర్శించారు. ఎన్‌టీపీసీఎల్ సీఎస్ఆర్ నిధులతో సుమారు రూ. 40 లక్షల విలువైన లాప్రోస్కోపిక్, హిస్టెరోస్కోపిక్ పరికరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ పరికరంతో గర్భసంచి లోపల సమస్యలను గుర్తించడం, చికిత్స అందించడం సులువవుతుందని వైద్యులు వివరించారు. ఈ సందర్భంగా రూ. 40 లక్షల పరికరంతో పాటు, ఎన్‌టీపీసీఎల్ నుండి కోటి, బోయింగ్ నుండి రూ. 43 లక్షల వరకు సీఎస్ఆర్ నిధులు రావడంలో కృషి చేసిన మంత్రితో పాటు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు.

: సమీక్షలో కీలక ఆదేశాలు

తనిఖీ అనంతరం, ప్రభుత్వ వైద్య కళాశాలలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తితో కలిసి మంత్రి అచ్చెన్నాయుడు సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చేపట్టే అన్ని నియామకాల విషయంలో రోస్టర్ విధానాన్ని, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా, పారదర్శకంగా




పాటించాలని అధికారులను ఆదేశించారు. ఓపీలో సీనియర్ వైద్యులు కూడా అందుబాటులో ఉండాలని, అన్ని విభాగాల్లో వైద్యులను షిఫ్ట్ పద్ధతిలో కేటాయిస్తూ రోస్టర్‌ను ప్రదర్శించాలని తెలియజేశారు. సర్జరీల సంఖ్యను పెంచాలని సూచించారు. ఆసుపత్రిలోని లిఫ్ట్ పని చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి, వైద్యం కోసం వచ్చే రోగులను మెట్ల ఎక్కించడం తగదని, తక్షణమే మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. రోగులకు అందించే ఆహారం (డైట్) మెనూ ప్రకారం ఉండాలని, ఆ మెనూ వివరాలను డిస్‌ప్లే చేయాలని, వంటగది పరిశుభ్రంగా (హైజీనిక్‌గా) ఉండేలా చూడాలని ఆదేశించారు.

: మౌలిక వసతులపై దృష్టి

రిమ్స్ జనరల్ ఆసుపత్రి ప్రత్యేక అధికారి, జాయింట్ డైరెక్టర్ బుడితి రాజశేఖర్ ఈ సందర్భంగా ఆసుపత్రిలోని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. 2014–19 మధ్య సుమారు రూ. 60 కోట్లతో నిర్మించిన భవనాలు ఫర్నిచర్ లేకపోవడం కారణంగా వినియోగంలోకి రాలేదని తెలియజేయగా, తక్షణమే రూ. 2 కోట్లు మంజూరు చేయుటకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. నేషనల్ అక్రిడేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ గుర్తింపు కోసం మౌలిక వసతులు మెరుగుపరచాల్సి ఉందని అధికారి తెలిపారు. ఆసుపత్రిలో 253 టాయిలెట్లు, వాష్ రూమ్‌లు ఉన్నప్పటికీ డ్రైనేజీ సమస్య ఉందని, దాన్ని పూర్తిగా పరిశీలించి అంచనాలు వేయాలని ఇంజినీర్లను మంత్రి ఆదేశించారు. బోయింగ్, ఐటీసీఎల్ వంటి సంస్థలు సిఎస్ఆర్ నిధులు కింద.వచ్చే ఏడాది కూడా అవసరమైన పరికరాలు సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నాయని, దీనికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని అధికారులు తెలిపారు. ఎమర్జెన్సీ విభాగం అధిపతి తమ విభాగంలో పడకల సంఖ్యను పెంచాల్సిందని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ శానిటేషన్, డ్రైనేజీ కమ్యూనికేషన్ వ్యవస్థలను సైతం మెరుగుపరచాలని ఆదేశించారు. సెక్యూరిటీ సిబ్బంది అందరూ యూనిఫారంలో ఉండాలని, వారి విధులను తరచూ తనిఖీ చేయాలని జేడీని ఆదేశించారు. గత సమీక్ష సమావేశాల మినిట్స్‌ను తదుపరి సమావేశంలో తప్పక ఉంచాలని, గత సారి మినిట్స్ అందించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మొత్తంగా, అన్ని లోపాలను సరిదిద్ది, ఉత్తమ వైద్య సేవలు అందించే మోడల్ ఆసుపత్రిగా రిమ్స్‌ను తీర్చిదిద్దుతామని, సింగుపురం వద్ద నర్సింగ్ కాలేజీని పూర్తి చేసి త్వరలో ప్రారంభిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు పునరుద్ఘాటించారు. రిమ్స్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ అప్పలనాయుడు, ఇంచార్జ్ సూపరింటెండెంట్ రామకృష్ణ, పలు శాఖల విభాగాధిపతులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# రద్దీ సీజన్‌లో మెరుగైన సేవలందిస్తున్నాం..

**- రైల్వే డిఆర్‌ఎం లలిత్ బోహ్రా**



(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)

దీపావళి పండుగ సీజన్, ఛాత్ పూజ సమయంలో, రైల్వే స్టేషన్లు, రైళ్లలో రద్దీ గణనీయంగా పెరిగిందని తూర్పు కోస్ట్ రైల్వేలోని వాల్తేర్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా తెలిపారు. ప్రయాణీకుల సంఖ్యలో ఈ పెరుగుదల వల్ల ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించడానికి, అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లలో ప్రత్యేక జనసమూహ నిర్వహణ చర్యల శ్రేణిని అమలు చేయడం జరిగిందన్నారు. ప్రయాణీకులకు సహాయం చేయడానికి విచారణ కౌంటర్లతో పాటు అదనపు టికెట్ కౌంటర్లు, ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మెషీన్లను ఏర్పాటు చేసామన్నారు. ఇబ్బంది లేని టికెటింగ్ కోసం డిజిటల్ చెల్లింపుల విధానం, క్యూ ఆర్ స్కానర్లను ప్రోత్సహించామన్నారు. ప్రయాణీకుల సౌకర్యాన్ని నిర్ధారించడానికి క్యాటరింగ్ సేవలు, తాగునీటి సౌకర్యాలను తక్షణమే అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు తెలిపారు అలాగే ఉన్న రైళ్లలో అదనపు కోచ్‌లు పెంచబడ్డాయన్నారు. తరచుగా రైలు విచారణ, ప్రకటన వ్యవస్థలు అమలులో ఉన్నాయన్నారు. నవీకరించబడిన సమాచారం స్టేషన్ అంతటా బోర్డులలో ప్రముఖంగా ప్రదర్శించ బడుతుందని చెప్పారు. ఆన్‌బోర్డ్‌లోని రైళ్లను సమర్థవంతంగా పర్యవేక్షించ డానికి ఆర్పిఎఫ్, వాణిజ్య విభాగంతో కూడిన ప్రత్యేక బృందాలను నియమించ చామని అన్నారు. ప్రయాణించే ప్రయాణీకులకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడానికి డివిజన్ అంతటా ఇంటెన్సివ్ క్లీనింగ్ డ్రైవ్‌లు నిర్వహించబడుతున్నాయని వెల్లడించారు. ఈ రద్దీ సీజన్‌లో మెరుగైన సేవలందించడానికి మాకు సహాయపడే సమర్థవంతమైన జనసమూహ నిర్వహణ కోసం రైల్వే పరిపాలన ప్రయత్నాలకు ప్రజలు సహకరించాలని కోరారు.

## చెట్టు కొమ్మకు ఉరి వేసుకుని వ్యక్తి మృతి



**ఆరిలోవ, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** ఓల్డ్ డైరీ ఫారం నుండి ఎండాడ వైపు వెళ్తున్న జాతీయ రహదారిలో జూ సమీపంలో విశాఖ వ్యాలీ జంక్షన్ దాటిన తర్వాత ఒక వ్యక్తి(35) చెట్టుకొమ్మకు ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. అయితే ఈ ఘటన జాతీయ రహదారికి పక్కనే జరగడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సుమారు సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఆరిలోవ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు. కాగా మృతిని వివరాలు ఇంకా తెలియలేదు.

# నగరంలో వ్యాపారస్తులు డస్ట్ బిన్లు ఉపయోగించాలి

**- బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే చర్యలు తప్పవు**
**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

నగరంలో గల వ్యాపారస్తులు, వాణిజ్య సముదాయాలలో తమ దుకాణాల ముందుడస్ట్ బిన్లు తప్పనిసరిగా ఉపయోగించాలని, లేనియెడల వారి వ్యాపార లైసెన్సులు రద్దు చేయడంతో పాటు తగిన జరిమానాలు చర్యలు చేపట్టడం జరుగుతుందని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ 2 జోన్ లోని 11, 12, 13 వార్డుల పరిధిలోని ఆరిలోవ లోని బాలాజీ జంక్షన్, శాంతినగర్ కొండ ప్రాంతం, దుర్గా బజారులోని అన్నా క్యాంటీన్ పరిశీలన తదితర ప్రాంతాలలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ ముందుగా ఆరిలోవ , బాలాజీ నగర్ లో మాంసం దుకాణం, పూల వ్యాపారులు విక్రయిస్తున్న వీధి వ్యాపారులు వ్యర్ధాలను రోడ్లపై వేయడంతో కమిషనర్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆ వ్యర్ధాలను వారిచే స్వయంగా తొలగింప చేశారు. ఆరిలోవలోని టిఫిన్ సెంటర్ వద్ద డస్ట్ బిన్ లేకపోవడం గమనించి ఆ టిఫిన్ సెంటర్ యజమానికి 1000 రూపాయలు అపరాధ రుసుమును వసూలు చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్ను ఆదేశించారు. నగరంలో ప్రతి దుకాణం ముందు 3 డస్ట్ బిన్ లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. తదుపరి శాంతిపురం కొండ వాలు నివాస ప్రాంతాన్ని సందర్శించి ప్రజలతో మాట్లాడుతూ ఆ ప్రాంతాలకు నిత్యం చెత్త తరలించే వాహనాలు సమయానికి వస్తున్నాయా ? వ్యర్ధాలను విభజించి సిబ్బందికి అందిస్తున్నారా, లేదా అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అలాగే తాగునీరు ఏ సమయానికి వస్తుంది ఎంత సమయం ఇస్తున్నారని, తాగునీరు సంతృప్తికరంగా సరఫరా జరుగుతుందా, వీధిలైట్లు సమయానికి వెలుగుతున్నాయి లేదా అని అడిగి తెలుసుకున్నారు. నిత్యం నిర్ణీత సమయానికి తాగునీరు ప్రజలకు సరఫరా చేయాలని, వీధిలైట్లు నిత్యం వెలిగేలా చర్యలు చేపట్టాలని నీటి సరఫరా, ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్లకు కమిషనర్ ఆదేశించారు. నగరంలో గల వ్యాపారస్తులు, వాణిజ్య సముదాయాలలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు తప్పనిసరిగా తమ దుకాణాల ముందు డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసుకోవాలని వ్యర్ధాలను డస్ట్ బిన్లలో వేసి రోజు జీవీఎంసీ వాహనాలకు అందించాలని ,అలా కాకుండా బహిరంగ ప్రదేశాలలోను, రోడ్ల పైన, కాలువలలో ,పుట్పాతులపై వ్యర్ధాలు వేస్తే వ్యాపారస్తులకు 1000 రూపాయలు, ఇతరులకు 500 రూపాయలు జరిమానా విధిస్తూ తగిన చర్యలు శానిటరీ ఇన్స్పెక్టర్లు చేపట్టాలని కమిషనర్ ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు.

**"అన్న క్యాంటీన్ కమిషనర్ పరిశీలన"**

అనంతరం దుర్గా బజార్ లోనే అన్న క్యాంటీన్ పరిశీలించి వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. ఆహారం రుచికరముతో పాటు సూచిక బోర్డులో ఉన్న విధంగా అందిస్తున్నారా అని ఆహారం భుజిస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్ వద్ద ఉన్న టోకెన్ సిస్టంను పరిశీలించి అన్న క్యాంటీన్లోని ఆహారంతో పాటు పరిశుభ్రత పాటించాలని మంచి రుచికరమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కె . కనకమహాలక్ష్మి, సహాయ వైద్యాధికారి డాక్టర్ రవికుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం నుఆకస్మిక తనిఖీ చేసిన జోన్ 2 కమీషనర్ కనకమహాలక్ష్మి



**మధురవాడ, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** మధురవాడ లో సచివాలయం ను జోన్2 కమీషనర్ కే కనకమహాలక్ష్మి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వార్డ్ 5 మారికవలస 78 సచివాలయంలో సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ తనికీలో రిజిస్టర్లు మరియు వారి పని విధానాలు పరిశీలించారు. ఈ సందర్భంగా జోన్2 కమీషనర్ మాట్లాడుతూ సచివాలయం సిబ్బందికి పలు సూచనలు చేసారు. సచివాలయం లో అందుబాటులో ఉండి ప్రజలకు పౌర సేవలు అందేవిధంగా చూడాలని తెలిపారు. పౌర సేవలు అందచేయటం లో ఆలసత్వం ఉండరాదని తెలిపారు.

## సమన్వయంతోనే భీమిలి ఉత్సవ్ విజయవంతం

**: ఎమ్మెల్యే గంటా**



**విశాఖపట్నం, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, టూరిజం, విద్యా తదితర ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పని చేసి భీమిలి ఉత్సవ్ ను ఘనంగా నిర్వహించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భీమిలి ఉత్సవ్ ను ప్రజలకు, టూరిస్టులకు అనుకూలమైన తేదీల్లో నిర్వహించాలని సూచించారు. భీమిలి చారిత్రక గొప్పదనాన్ని తెలియజేసేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలన్నారు. కోలాటాలు.. బోట్ రేసింగ్.. పారా గ్లైడింగ్.. బీచ్ వాలీబాల్.. కబడ్డీ.. డ్రాయింగ్.. రంగోలి.. కుకింగ్.. తదితర విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్టు అధికారులు చెప్పగా.. ఉత్సవ్ లో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. టీడీపీ హయంలో క్రమం తప్పకుండా ఎంతో ఉత్సాహంగా జరిపిన ఉత్సవ్ ను వైసీపీ హయంలో నిర్వహించకుండా ఆ స్ఫూర్తిని నిర్వీర్యం చేశారని విమర్శించారు. సమావేశంలో టూరిజం రీజనల్ డైరెక్టర్ కల్యాణి, జిల్లా టూరిజం అధికారి మాధవి, డివిజనల్ మేనేజర్ జగదీష్, భీమిలి జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నగర పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచండి

**-అంతర్జాతీయ కార్యక్రమాలకు నగరాన్ని సుందరీకరించండి -పారిశుద్ధ్య కార్మికుల జీతాలను నిర్ణితకాలంలో చెల్లించండి**
**- విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**



**విశాఖపట్నం, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో పారిశుద్ధ్య పనులను మెరుగుపరచాలని , విశాఖ నగర వేదికగా జరుగబోవు అంతర్జాతీయ కార్యక్రమాలకు నగరాన్ని సుందరకరించాలని , పారిశుద్ధ్య కార్మికుల విధులను హాజరును పరిశీలించి నిర్ణీత కాలంలో వారి వేతనాలను చెల్లించాలని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ జోనల్ కమిషనర్లు, ప్రధాన వైద్యాధికారి, సహాయ వైద్యాధికారులతో సమీక్ష సమావేశం ప్రధాన కార్యాలయంలో గల తన చాంబర్లో నిర్వహించారు. ఈ సమావేశంలో మేయర్ మాట్లాడుతూ విశాఖ వేదికగా అంతర్జాతీయ కార్యక్రమాలు నగరంలో త్వరలో జరుగనున్నందున విశాఖ నగరాన్ని మరింత సుందరీకరిస్తూ, పారిశుద్ధ్య పనులను మెరుగుపరచాలని , అలాగే పారిశుద్ధ్య కార్మికుల జీతాలను నిర్ణీత కాలంలో చెల్లించేందుకు జోనల్ కమిషనర్లు, ప్రజారోగ్య అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. ముఖ్యంగా బీచ్ రోడ్లో పారిశుద్ధ్య పనులను మరింత మెరుగుపరచాలని ,అందుకు తగినంత కార్మికులను ఏర్పాటు చేయాలని, ఇటీవల తన పర్యటనలో బీచ్ తీర ప్రాంతంలో పారిశుద్ధ్య కార్మికులు తక్కువ మంది విధులు నిర్వహించడం గమనించానని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఎక్కువగా విధులకు గైర్హాజరైనట్లయితే అటువంటి వారిని గుర్తించి వారిపై చర్యలు చేపట్టాలని , అలాగే సుదీర్ఘకాలం నుండి విధులకు గైర్హాజరవుతున్న పారిశుద్ధ్య కార్మికుల జాబితాను సిద్ధం చేయాలని, మరణించిన, పదవీ విరమణ పొందిన పారిశుద్ధ్య కార్మికుల స్థానాలలో కొత్తవారిని తీసుకునేందుకు కావలసిన చర్యలను, ప్రణాళికలను సిద్ధం చేయాలని ప్రధాన వైద్యాధికారికి , జోనల్ కమిషనర్లకు మేయర్ ఆదేశించారు. అలాగే నగరంలో ఎక్కువ ఏ ఏ చోట్ల పారిశుద్ధ్య పనులు అవసరమో గుర్తించి అక్కడ పారిశుద్ధ్య పనుల మెరుగుకు అవసరమగు వర్కర్లను సర్దుబాటు చేయాలని అన్నారు. ఇకపై వార్డుల్లో నిత్యం పర్యటిస్తానని పారిశుద్ధ్య పనితీరులో ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్లకు ,సహాయక వైద్యాధికారులకు మేయరు తెలిపారు. బీచ్ లో సందర్శకులు ,విహారయాత్రికులు ఎక్కువగా సందర్శిస్తున్నందున వారికి కల్పించవలసిన మౌలిక సదుపాయాలలో భాగంగా స్నానపు గదులను, పబ్లిక్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని ,ఇప్పుడు ఉన్న టాయిలెట్లకు అదనంగా ఆర్కే బీచ్ నుండి అప్పుగర్ వరకు అవసరమైన చోట టాయిలెట్లు, స్నానపు గదుల ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. బీచ్ లో కలుస్తున్న ప్రధాన కాలువల పరిశుభ్రతకు అవసరమగు చర్యలు చేపట్టాలని మేయర్ జోనల్ కమిషనర్లను ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో అందరు జోనల్ కమిషనర్లు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి నరేష్ కుమార్, అందరు సహాయక వైద్యాధికారులు, శానిటరీ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.




# కూటమి ప్రభుత్వంలో పోలీసులంటే ఎవరికి భయం లేదు

- రెవెన్యూ సరిగా పనిచేయలేదు
- బైండోవర్ కేసులు పెట్టినా లెక్కచేయకుండా హత్య చేశార



**నర్సీపట్నం, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత హత్యలు దోపిడీలు దొంగతనాలు రేప్ కేసులు పెరిగిపోయాయి పోలీస్ రెవిన్యూ పూర్తిగా నిర్వీర్యమైపోయిందని ఎవరికి పోలీసులన్నా రెవిన్యూ అన్న భయం లేకుండా పోయిందని పాలనలో వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారాయని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు. మంగళవారం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి వచ్చి, హత్యకు గురైన కొయ్యూరు జడ్పీటీసీ వారా నూకరాజు మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ వారా నూకరాజు మరణాన్ని తాను రాజకీయం చేయదలుచుకోలేదని అన్నారు. కానీ గతంలో ఇదే భూవివాదానికి సంబంధించి తమ పార్టీ నాయకుడైన జడ్పీటీసీ నూకరాజుపై దాడి చేసి కొట్టి గాయ పరిచారని చెప్పారు. ఇదే మొదటి సంఘటన కాదని అన్నారు. బైండోవర్ కూడా చేశారని పోలీసులు చెబుతున్నారని అయినా హత్యకు తెగబడ్డారంటే ఇందులో వ్యవస్థల వైఫల్యం కనిపిస్తున్న దని ఆరోపించారు. ప్రజలకు పోలీసులంటే భయం ఉండాలి. రెవెన్యూ శాఖ అంటే గౌరవం ఉండాలని వ్యాఖ్యానించారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు పోలీసులు రెవెన్యూ అధికారులు సీరియస్ గా తీసుకోవడం లేదని, ఏదైనా జరగరాని సంఘటన జరిగితేనో, ప్రజలు రోడ్ల మీదకు వస్తేనే అప్పుడు మాత్రమే స్పందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య తీవ్రతను గుర్తించి, తగిన రీతిలో స్పందించాల్సిన బాధ్యత వ్యవస్థలపై ఉందన్నారు. శాంతి భద్రతల విషయంలో భయం అనేది ఉండేలా పనిచేయాలని మేము కోరుతున్నామని అన్నారు. వారా నూకరాజు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు, నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్, పాడేరు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, అనకాపల్లి పార్లమెంట్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత బొడ్డేడ ప్రసాద్, బుచ్చియ్య పేట జడ్పీటీసీ దొండ రాంబాబు, గొలుగొండ జడ్పీటీసీ గిరిబాబు, అల్లూరి సీతారామరాజు జిల్లా కు చెందిన వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం

**దేవరాపల్లి, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** పంచాయతీల అభివృద్ధిపై మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం (నేడు ) మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఎం వి సువర్ణ రాజు తెలిపారు. మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరం లో ఉదయం 10.30 గంటలకు ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందన్నారు.



# 'ఎక్స్' వేదికనెక్కిన తగరంపూడి పంచాయతీ

- జాతీయ ఉత్తమ పంచాయతీపై కూటమి నాయకుల కక్ష
- జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం
- ప్రధాని మోడీకి ఎక్స్ వేదికగా ఫిర్యాదు
- ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే, కలెక్టరు కూడా!




**అనకాపల్లి, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** గ్రామంలో అభివృద్ధికి కూటమి నాయకులు, అధికారులు సహకరించడం లేదని తగరంపూడి గ్రామ సర్పంచ్ యాదగిరి అప్పారావు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ లకు మంగళవారం ఫిర్యాదు చేశారు. గత ఏడాది డిసెంబర్ 6 వ తేదీన తగరంపూడి గ్రామ పంచాయతీకి క్లీన్ అండ్ గ్రీన్ విభాగంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ అవార్డు జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీగా వచ్చినందున ఒక కోటి రూపాయల నగదు కూడా మంజూరు చేశారని, నేటికి ఏడాది కావస్తున్నా సదరు డబ్బులు ఖర్చు చేయనీయడం లేదంటూ వాపోయారు. గ్రామ ప్రథమ పౌరుడుగా మండల, డివిజను, జిల్లా కలెక్టరు వరకూ ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యమని, అభివృద్ధి లేక గ్రామంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రజాప్రతినిధులు స్పందించి తగరంపూడి అభివృద్ధికి సహకరించాలని పేర్కొన్నారు.




# పక్కా ప్రణాళికతో కొయ్యూరు జడ్పీటీసి



- వారా నూకరాజు దారుణ హత్య
- భూ వివాదమే ప్రధాన కారణం
- జడ్పీటీసి దారుణ హత్యతో నర్సీపట్నంలో ఉద్రిక్తత వాతావరణం

**నర్సీపట్నం, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం జిల్లా ప్రాదేశిక సభ్యుడు (జడ్పీటీసి) వారా నూకరాజు దారుణ హత్యకు గురయ్యారు. ప్రస్తుతం ఈయన కొయ్యూరు మండలం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున జడ్పీటీసి గా ఉన్నారు. కొయ్యూరు మండలం నుంచి ఒకసారి సిపిఐ తరఫున, రెండుసార్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున జడ్పీటీసిగా గెలిచారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా పనిచేశారు. మండల ప్రజల్లో రాజకీయంగా గట్టిపట్టు ఉంది. సిపిఐ పార్టీ నుంచి కొయ్యూరు మండల జడ్పీటీసి గా గెలిచి 2001- 06 మధ్యకాలంలో విశాఖ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా పనిచేశారు. కొయ్యూరు మండలం చిట్టెంపాడు గ్రామానికి చెందిన నూకరాజు కొంతకాలంగా రోలుగుంట మండలం ఎం.కే. పట్నం రెవెన్యూ పరిధిలోని ఒక భూ వివాదానికి సంబంధించి గిరిజన రైతులతో వివాదాల జరుగుతున్నాయి . ప్రాథమిక సమాచారం ప్రకారం దీపావళి రోజున వివాదాస్పదమైన ఈ భూమి వద్దకు నూకరాజు వెళ్లారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ భూమికి సంబంధించి మధ్య తరచుగా గొడవలు జరుగుతున్నాయి. సోమవారం ఇదే భూమికి సంబంధించిన వివాదం లో ప్రత్యర్థులు నూకరాజును కత్తులతో నరికారు. ప్రత్యర్థుల దాడిలో జడ్పీటీసి నూకరాజు అక్కడికక్కడే మరణించారు. సంఘటన గురించి తెలుసుకున్న రోలుగుంట ఎస్సై రామకృష్ణారావు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ జరుపుతున్నారు. కొయ్యూరు మండలం వైసిపి జడ్పీటీసి వారా నూకరాజు దారుణ హత్య గురయ్యారు. రోలుగుంట మండలం చటర్జీ పురం వద్ద ఆయనకు పది ఎకరాల పొలం ఉంది. భూమికి సంబంధించిన పట్టా ఆయన పేరు మీదే ఉంది. అయితే ఆ భూమిని గిరిజనులు సాగు చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ భూ విషయం మీద గిరిజనులకు ఆయనకు గొడవలు జరుగుతున్నాయి. గతంలో ఆయన మీద గిరిజనులు దాడి చేశారు. ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో దాదాపు నెల రోజులపాటు చికిత్స పొంది ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ గొడవల నేపథ్యంలో బైండోవర్ కేసులు కూడా పోలీసులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం జడ్పీటీసి నూకరాజు భూముల దగ్గరికి వెళ్లారు. గిరిజనులకు ఆయనకు మధ్య వాగ్వాదం నడిచింది. మాట మాట పెరిగి గిరిజనులు ఆయనను హత్య చేశారు. రోలుగుంట మండలం చటర్జీ పురం వద్ద ఆయనకు పది ఎకరాల పొలం ఉంది. భూమికి సంబంధించిన పట్టా ఆయన పేరు మీదే ఉంది. అయితే ఆ భూమిని గిరిజనులు సాగు చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ భూ విషయం మీద గిరిజనులకు ఆయనకు గొడవలు జరుగుతున్నాయి. గతంలో ఆయన మీద గిరిజనులు దాడి చేశారు. ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో దాదాపు నెల రోజులపాటు చికిత్స పొంది ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ గొడవల నేపథ్యంలో బైండోవర్ కేసులు కూడా పోలీసులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం జడ్పీటీసి నూకరాజు భూముల దగ్గరికి వెళ్లారు. గిరిజనులకు ఆయనకు మధ్య వాగ్వాదం నడిచింది. మాట మాట పెరిగి గిరిజనులు ఆయనను కత్తులతో దాడి చేసి హత్య చేశారు. పోలీసులు ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది విచారణ చేస్తున్నామని దోషులను శిక్షిస్తామని పోలీసులు తెలిపారు.



# అక్రమ అరెస్టులను ఖండించండి

**: సీపీఎం**

**అచ్చుతాపురం, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** నక్కపల్లి లో బల్క్ డ్రగ్ పార్క్ వద్దని మత్స్యకారులు గత 11 రోజులుగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మత్స్యకారులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఈరోజు నక్కపల్లి ప్రాంతానికి పర్యటనకు వెళ్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావును ఎలమంచిలి పోలీసులు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం అన్యాయం వెంటనే అరెస్ట్ చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు విడుదల చేయాలని బల్క్ డ్రగ్ పార్క్ కు వ్యతిరేకంగా పోరాడుతున్న మత్స్యకారుల మనోభావాలను గుర్తించాలని సిపిఎం అచ్చుతాపురం కన్వీనర్ ఆర్ రాము కోరారు.






## కలెక్టర్‌తో పాలకొండ ఎమ్మెల్యే భేటీ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ మంగళవారం కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కలెక్టర్కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో పాలకొండ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్య విషయాలు, పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల పురోగతి, మరియు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం గురించి చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

## గిరిజనుల అభిప్రాయం మేరకే పవర్ ప్రాజెక్ట్‌పై తుది నిర్ణయం

### – మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**మక్కువ, అక్టోబర్ 21, (మేజర్ న్యూస్) :** నిర్ణయం మేరకే పవర్ ప్రాజెక్ట్ పై తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టం చేశారు. దుగ్గేరు ప్రాంతంలో పంపుడ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం నిరసిస్తూ , ప్రాజెక్టు నిర్మాణం నిలిపివేయాలంటూ దుగ్గేరు ప్రాంత గిరిజనులు మంత్రి గుమ్మడి





సంధ్యారాణి ని స్వయంగా కలిసి వినత పత్రం అందజేశారు. ఇందుకు స్పందించిన ఆమె గిరిజనుల అభిప్రాయం మేరకే పవర్ ప్రాజెక్ట్ పై తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. గిరిజనుల అభిప్రాయం ఎంతో ముఖ్యమైనది. త్వరలో దుగ్గేరు ప్రాంత గిరిజన ప్రజలతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆ సమావేశంలో ప్రజల నిర్ణయానుసారంగా తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

### – మండల నోడల్ ఆఫీసర్ కెసిఆర్ రెడ్డి



**మక్కువ, అక్టోబర్ 21, (మేజర్ న్యూస్) :** విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మక్కువ మండల నోడల్ ఆఫీసర్ కెసిఆర్ రెడ్డి సూచించారు. మంగళవారం నాడు మక్కువ మండల రెసిడెన్సీయల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తిన యెడల సంబంధిత ఏఎన్ఎం ల సహాయంతో సమీప ఆస్పత్రికి తరలించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాలల వారి పిల్లల హాజరు, సానిటేషన్, విద్యార్థులు అందిస్తున్న భోజన సదుపాయం, త్రాగునీటి సదుపాయము తదితర సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశములో ఎంపిడిఓ, ఎన్ అర్జున రావు, ఉప ఎంపిడిఓ , ఎన్ సూర్యనారాయణ , కాశీపట్నం కెవిజిబి, వైఎస్ వలస, ఏకలవ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఎంఈఓ, శ్యామ్ సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వేని ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



**సీతానగరం, అక్టోబర్ 21 మేజర్ న్యూస్ :** మండలం ఇప్పలవలస గ్రామంలో జరుగుతున్న రీసర్వేని పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వే, రెవిన్యూ అధికారులకు పలు సూచనలు చేస్తూ దిశా నిర్దేశం చేశారు. సర్వే అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి రీసర్వే చేపట్టాలని, ఎక్కడా ఎటువంటి తప్పిదాలకు తావులేకుండా పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. అదే సమయంలో ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ కూడా పక్కాగా ఉండాలని, పూర్తి చేసిన మేరకు రికార్డులన్నీ పారదర్శకంగా ఉండాలని స్పష్టం చేశారు. అనంతరం సీతానగరం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులకు, సిబ్బందికి మార్గ దర్శకాలను జారీచేశారు. ఈ పర్యటనలో రెవిన్యూ, సర్వే అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి లక్షణాలు స్పష్టంగా గుర్తించాలి

### – ఎన్.సి.డి&ఆర్.బిఎస్.కె పిఓ డాక్టర్ జగన్ మోహన్

**సీతానగరం,అక్టోబర్21 మేజర్ న్యూస్ :** వ్యాధి లక్షణాలు స్పష్టంగా గుర్తించి,నిర్ధారణ చేసి తగు చికిత్స అందించాలని జిల్లా ఆర్.బిఎస్.కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. సీతా నగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు జోగింపేట కెజిబివి హాస్టల్‌ను మంగళవారం సందర్శించారు. ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమాచారం తెలుసుకున్నారు. అందజేసిన చికిత్సా వివరాలపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. రోగ లక్షణాలు స్పష్టంగా తెలుసుకొని నిర్ధారణ చేయాలని తద్వారా అవసరమైన చికిత్స అందించాలన్నారు. ల్యాబ్‌లో నిర్ధారణ పరీక్షలు, నివేదికలు పరిశీలించారు. జ్వరాలకు రక్త పూతలను సేకరించాలన్నారు. ప్రతీ వారం నమోదు అవుతున్న కుక్కకాటు,పాముకాటు కేసులపై తెలుసుకొని ఏఆర్వి, ఏఎస్వి ఇంజక్షన్ల లభ్యతపై తెలుసు కున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతీ రోగి సంతృప్తి చెందేలా వైద్య సేవలందిం చాలని సూచించారు.

**విద్యార్థుల ఆరోగ్యంపై ఆరా :** అనంతరం జోగింపేట, కెజిబివి హాస్టల్ ను



డాక్టర్ జగన్ మోహన్ సంద ర్శించి హాస్టల్ పరిసరాలు, సిక్ రూమ్,సిక్ రిజిస్టర్ పరిశీలించారు.విద్యార్థుల అనారోగ్య సమస్యలు, వైద్య పరీక్షలు,చికిత్స వివరంగా తెలిసేలా సిక్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. త్రాగునీటి ఆర్ఓ ప్లాంట్ పనితీరుపై పరిశీలించారు. హాస్టల్ ఏఎన్ఎం,వార్డెన్, వైద్య సిబ్బంది విద్యార్థుల ఆరోగ్య సమాచారాన్ని తరచుగా తెలుసుకొని సమస్యలపట్ల తక్షణమే స్పందించాలన్నారు. విద్యార్థులకు రక్తహీనత, సీజనల్ వ్యాధులు, కామెర్లు, పరిశుభ్రత అంశా లపై అవగాహన కల్పించారు.వైద్య సిబ్బంది విధిగా వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా.సుశీల, సిహెచ్ఓ ఎస్వీ.రమణ, హాస్టల్ ప్రిన్సిపాల్ జె.సంధ్య, సూపర్వైజర్స్ రవణమ్మ, భవాని, గోపాల్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘాట్ రోడ్ గ్యాస్ ట్యాంకర్ బోల్తా – ట్రాఫిక్ అంతరాయం



**పాచిపెంట, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ :** మండలంలోని రోడ్డ వలస గ్రామం సమీపంలో ఘాట్ రోడ్ లో ఇండియన్ గ్యాస్ ట్యాంకర్ బోల్తా పడడంతో ట్రాఫిక్ జామ్ అయ్యి మంగళవారం రాకపోకలకు అంతరాయం కలిగింది. సోమవారం నాడు ఘాట్ రోడ్డులో ఇండియన్ గ్యాస్ ట్యాంకరు బోల్తా పడిన సంఘటన చోటుచేసుకుంది. బోల్తా పడిన ట్యాంకర్‌ను బయటకు తీసేందుకు సహాయక చర్యలు చేపట్టడం వలన మంగళవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. సాలూరు రూరల్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక పోలీసుల సహకారంతో సహాయక చర్యలు చేపట్టారు. సహాయక చర్యలు చేపట్టేందుకు ఘాట్ రోడ్డు పైకి వాహనాలు వేళ్ళక ముందు పి కొనవలస పోలీస్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను నిలిపివేశారు. విశాఖపట్నం నుండి ఒడిస్సా రాష్ట్రానికి వెళ్తున్న ఇండియన్ గ్యాస్ ట్యాంకర్ల బోల్తా పడడంతో వాహనాలను ఘాట్ రోడ్డు కిందనే నిలిపి వేయడం వలన ప్రయాణదరులకు, వాహనదారులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఎట్టకేలకు స్థానిక పోలీసుల సహకారంతో సాయంత్రం క్లియర్ చేయడం జరిగిందని సాలూరు రూరల్ సీఐ రామకృష్ణ తెలిపారు.



# అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన చర్చిలపై చర్యలు తీసుకోవాలి



నెల్లిమర్ల, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ : జిల్లాలో అనుమతులు లేకుండా నిర్మాణాల చేపడుతున్న చర్చిలపై చర్యలు తీసుకోవాలని హిందూ ధర్మ రక్షా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ వేణుగోపాలరావు, బిజెపి మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం నెల్లిమర్ల తహశీల్దార్ శ్రీకాంత్‌కి వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ నగర పంచాయతీతో పాటు, రూరల్ మండలంలోని గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా చర్చిలు వెలుస్తున్నాయని చెప్పారు. పాస్టర్లు హిందూ దేవుళ్లను దుర్భాషలాడుతూ మత ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఈనెల 14న నెల్లిమర్ల గ్రామదేవత పూడమ్మతల్లి సదరు గుడి, రామ మందిరం వద్ద హిందూ దేవుళ్లను దూషించి మత మార్పిళ్లకు పాల్పడిన గోస్పెల్ ఆఫ్ కింగ్ డమ్ చర్చి పాస్టర్ ఇమ్మానియేల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. పూడమ్మతల్లిని సైతాన్ అంటూ సంభోదించి భక్తులు, యువత, హిందువుల మనోభావాలను దెబ్బ తీశారని చెప్పారు. దైవతలు, హిందూ దేవాలయాల వద్ద దేవుళ్లను దూషించి మాట్లాడడం ఐపిసి సెక్షన్ 153(ఎ) ప్రకారం నేరమని సదరు పాస్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదరు గోస్పెల్ ఆఫ్ కింగ్ డమ్ చర్చి ఇంటి నిర్మాణానికి అనుమతి తీసుకుని చర్చి నిర్మాణం చేపట్టారని చెప్పారు. జీఓ ఎంఎస్ నెంబరు 376 29-11.2012 ఏపి యాక్ట్ 13, 1994 ప్రకారం మైనారిటీ మత సంబంధ కట్టడాలకు కలెక్టర్ అనుమతి తప్పనిసరి అన్నారు. ఈ చర్చి నిర్మాణంపై సమగ్ర విచారణ చేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో హిందూ ధర్మ రక్ష సమితి జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మోహనరావు, ఎన్వి కృష్ణారావు, లీగల్ సెల్ పి.గణపతిరావు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు నడిపేన నారాయణమూర్తి ఉన్నారు.

# తక్షణమే డిఏ ఉత్తర్వులు 60, 61లను సవరించాలి

## డిఏ బకాయిలు పొందాలంటే రిటైర్ అవ్వాలి లేదా మరణించాలి.. ఇదెక్కడిన్యాయం : ఏపిటిఎఫ్ డిమాండ్




బొబ్బిలి, అక్టోబర్ 21: మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం డి ఏ చెల్లింపుల విషయంలో విడుదల చేసిన ఉత్తర్వులలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు 01.01.24 నుండి 30.9.25 వరకు చెల్లించాల్సిన డిఏ బకాయిలను (ఎరియర్స్) ప్రభుత్వసర్వీస్ నుండి వైదొలగే సమయంలో అంటే పదవీవిరమణ అనంతరం ఇస్తామని లేదా చనిపోయిన ఉద్యోగి అయితే వారసులకు ఇస్తామని జిఓలో పేర్కొనడం దారుణమని ఇది ఎంతవరకు న్యాయమని ఏపిటిఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జెసి రాజు అన్నారు. మంగళ వారం ఏపీటిఎఫ్ కార్యాలయంలో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఖచ్చితంగా ఉద్యోగుల పట్ల వివక్షత చూపటమే నని, తక్షణమే జిఓ 60, 61లను సవరించాలని, ఉత్తర్వుల్లో ఉన్న 11.12 పేరాలను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. డిఏ బకాయిలు చెల్లింపులో జారీచేసిన ఉత్తర్వులు తీవ్ర గందరగోళంగా,ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేసేవిగా ఉన్నాయన్నారు. పదవి విరమణ చేసి పింఛను పొందుతున్న వారి విషయం లో 2027-28 సంవత్సరంలో 12 వాయిదాల్లో బకాయిలు చెల్లిస్తామనటం ఎంతవరకు న్యాయం అని అన్నారు. అంతే కాకుండా డిఏ ఉత్తర్వుల్లో సిపిఎస్ ఉద్యోగులకు బకాయిలను చెల్లించే విషయం ప్రస్తావించక పోవటం సిపిఎస్ ఉద్యోగులను అధికారులు మర్చిపోయారా అని ప్రశ్నించారు. నాలుగు డిఏలు ఇవ్వవలసి ఉన్నా ఒక డిఏతో సరిపెట్టిన ప్రభుత్వం చర్యల్లో ఒకవిధంగా జిఓలో మరొకవిధంగా అధికారులు పొందు పరచటం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఉపాధ్యాయులను మోసం చేయటమే నని అన్నారు. తక్షణమే జి ఓ లు సవరించాలని కోరారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన 21 నెలల డి ఏ బకాయిలు వారి పి ఎఫ్ ఖాతాకు జమ చేయాలి,సి పి ఎస్ ఉద్యోగులకు, పింఛను దారులకు నగదు రూపంలో బకాయిలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.సమావేశంలో జిసిహెచ్ జి.శర్మ, చిన్నా రావు, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన లేకపోతే చర్యలు తప్పవు : ఐసిడిఎస్ సిడిపిఓ లావణ్య



భోగాపురం అక్టోబర్ 21: మేజర్ న్యూస్ : నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని, ప్రధానంగా సమయపాలన విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే ఇకపై క్షమించేది లేదని ఐసిడిఎస్ సిడిపిఓ వై.లావణ్య హెచ్చరించారు. భోగాపురం ప్రధాన కార్యాలయంలో మూడు మండలాల కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విధి నిర్వహణలో కొన్ని కేంద్రాల పనితీరు అసంతృప్తిగా ఉందని, మార్చుకోకపోతే చర్యలకు వెనకాడేదే లేదన్నారు. సక్రమంగా రికార్డుల నిర్వహణ, హాజరు, సరుకుల పంపిణీకి సంబంధించి ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఆవరణ ప్రదేశాలు శుభ్రంగా లేకపోవడంవల్ల వచ్చే చిన్నారులు ఇబ్బందులు పడతారని, ఎప్పటికప్పుడు పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలని సూచించారు. సరుకులను జాగ్రత్తగా చేసుకోవాలని ఏవో సాకులు చెప్పి పక్కదారి పట్టే ప్రయత్నాలు చేస్తే తరువాత ఇబ్బందులు పడేది మీరేనని గుర్తు చేశారు. ఈ సమావేశంలో సూపర్వైజర్లు రాజేశ్వరి, సత్యవాణి, శ్రీదేవి, సుభాషిణి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# భరోసా ఇచ్చారు.. బాధలు తీర్చారు

భోగాపురం, సెప్టెంబర్ 29: మేజర్ న్యూస్ : పేదవారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని



నెల్లిమర్ల తెదేపా ఇంచార్జ్, ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. నెల్లిమర్ల నియోజకవర్గం పూసపాటిరేగ, భోగాపురం, డెంకాడ మండలాలకు చెందిన నలుగురు వ్యక్తులకు సహాయ నిధిని అందించారు. వారిలో నలుగురు లబ్దిదారులకు మొత్తం రూ. 3,35,051/- చెక్కులు రూపంలో అందజేశారు. పూసపాటిరేగ మండలం, ఎల్.పి.పాలెం గ్రామానికి చెందిన రౌతు సోమేశ్వరరావుకి రూ.1,69,050, గుంపాం గ్రామానికి చెందిన పతివాడ పైడినాయుడుకి రూ 66,900, భోగాపురం మండలం, నందిగాం గ్రామానికి చెందిన దుర్గాసి రమణకి 40,000, డెంకాడ మండలం, అమకాం గ్రామానికి చెందిన ఉప్పల సునీతకి 59,101 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గరి వెంకటరమణ, గుంపాం మాజీ సర్పంచ్ కొత్తకోట వెంకటరమణ, తెదేపా నాయకులు శ్రీను, మొయిద సీతంనాయుడు, దిండి సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గురునాధరావు



భోగాపురం, అక్టోబర్ 21: మేజర్ న్యూస్ : వైకాపా నెల్లిమర్ల అసెంబ్లీ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షునిగా పచ్చిపాల గురునాధ రావు ఎంపికయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వెలువడిన ఉత్తర్వులలో ఆయనకు సముచిత స్థానం కల్పించారు. పార్టీపై నిబద్ధత.. నమ్మకమైన వ్యక్తిత్వం కలిగి ఉన్న గురు నాధరావు ఈ పదవికి పూర్తిస్థాయి న్యాయం చేయగలరనే భావంతో ఆయన పేరును ప్రకటించారు. కొన్ని దశాబ్దాల నుంచి వీరి కుటుంబం రాజకీయానికి పెట్టింది పేరుగా దూసుకెళ్తూ ముందడుగు వేశారు. ఈయన సతీమణి పచ్చిపాల నాగలక్ష్మి మండల వైస్ ఎంపీపీగా రాణిస్తూ, ఈయనకు ఈ పదవి ఇవ్వడంపై సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషిచేసి పార్టీని 2029లో అధికారం తీసుకురావడమే లక్ష్యంతో పని చేస్తానని హామీ ఇచ్చారు.

# బాడంగిలో కుళ్లు తెగులుకు పేడ మూత్రం ఇంగువ ద్రావణం తయారీ



బాడంగి, అక్టోబర్ 21 (మేజర్ న్యూస్) : బాడంగి మండలం వీరసాగరం యూనిట్ పరిధిలోని బాడంగి గ్రామ రైతులు మరదాన పాపారావు, అప్పల నరసమ్మ వరి పంటల్లో కుళ్ళు తెగులు వ్యాప్తి కావడంతో, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ ఒన్ వై. సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం పరిశీలన అనంతరం నివారణ చర్యగా 20 లీటర్ల పేడ మూత్రం-ఇంగువ ద్రావణం తయారు చేయడం జరిగింది. ఈ ద్రావణం తయారీకి 6 లీటర్ల నీరు, 6 లీటర్ల ఆవు మూత్రం, 200 గ్రాముల ఇంగువ కలిపి మురగబెట్టి సిద్ధం చేశారు. సిద్ధమైన ద్రావణాన్ని వరి పొలాలలో పిచికారి చేయడం ద్వారా తెగులును సమర్థవంతంగా నియంత్రించవచ్చని రైతులకు సూచించారు. అదేవిధంగా, రైతులు ఎం.సింహాచలం, గౌరీ లతో కలిసి 7 రకాల విత్తనాలతో సప్తధాన్యాంకుర కషాయంను సామూహికంగా తయారు చేశారు. ఈ కషాయం వాడకం ద్వారా గింజ నాణ్యత మెరుగుపడడమే కాక, రంగు చక్కగా రావడముతో పాటు పంట ఉత్పాదకత బాగుంటుంది అని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఐసిఆర్పి టి.రామలక్ష్మి రైతులు పాల్గొన్నారు.

# గ్రీన్ అంబాసిడర్ల సమస్యలు పరిష్కరించాలి



భోగాపురం, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ : భోగాపురం మండలంలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ నాయకుడు బి. సూర్య నారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం భోగాపురం ఎంపీడీవో డి.డి.స్వరూపారాణికి వినతిపత్రం అందజేశారు. గ్రామాల పరిశుభ్రతలో, ప్రజల ఆరోగ్య రక్షణలో గ్రీన్ అంబాసిడర్లు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వీరికి కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు అమలు చేయటం లేదని, వెంటనే అమలు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## తూటి కాడ కషాయం పిచికారీతో సుడిదోమ నివారణ



**బాడంగి, అక్టోబర్ 21 (మేజర్ న్యూస్) :** మండలంలోని ముగడ క్లస్టర్ పరిధిలోని మల్లంపేట గ్రామంలో ఎస్.గోపయ్య, ఎస్.శ్రీను వరి పొలాలను మంగళవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్వన్ వై.ఈశ్వర రావు పరిశీలించినప్పుడు పంటల్లో దోమల ఉనికి గుర్తించబడింది. ఈ సందర్భంగా ఆయన తూటి కాడ కషాయం పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. తయారీ విధానంతూటాకులు 10 కిలోలు, మూత్రం 15 లీటర్లు, నీరు 15 లీటర్లు తీసుకుని మరిగించి చల్లారిన తరువాత మళ్లీ 15 లీటర్లు మూత్రం కలపాలి. అనంతరం ఈ కషాయాన్ని ప్రతి ట్యాంకుకు తగిన పరిమాణంలో కలిపి పిచికారీ చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసీఆర్పి ఎస్. ఇందిరా, మహిళా రైతులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## రోగుల అన్నదానానికి విరాళం



**చీపురుపల్లి అక్టోబర్ 21 మేజర్ న్యూస్ :** నిత్యం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదానం నిర్వహించే పట్టణానికి చెందిన మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అమృత హస్తం అన్నదాన పథకానికి మంగళవారం వేలూరి అమోఘ్ రూ.పది వేల విరాళాన్ని సంస్థ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖా డైరెక్టర్ గద్దె బాబురావు, వెంకట నరసమ్మ దంపతులు, కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ కమిటి చైర్మన్ గవిడి నాగరాజు, గుడివాడ రామ్మూర్తి నాయుడు, మీసాల కృష్ణమూర్తి, తంగుడు రామకృష్ణ, మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు పాల్గొన్నారు.

## పురమిత్ర యాప్ వినియోగం వల్ల బోలెడంత మేలు



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 21: మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా నగర ప్రజలకు పురపాలక సేవలను మరింత సులభతరంగా చేయడానికి ప్రభుత్వం పురమిత్ర యాప్‌ని అందుబాటులోకి తెచ్చిందని, నగర ప్రజలు ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా ప్లే స్టోర్లో డౌన్లోడ్ చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. పురమిత్ర యాప్ ద్వారా ప్రజలు మున్సిపల్ సేవలు, ఫిర్యాదులు, పన్ను చెల్లింపులు, జనన, మరణ నివాస ధ్రువీకరణ పత్రాలు వంటి దాదాపు 122 పురసేవలను పొందవచ్చునని అన్నారు. సమస్యలను ఫిర్యాదు తో పాటు ఫోటోలను కూడా అప్లోడ్ చేయవచ్చునని తెలిపారు. వీధి దీపాలు, చెత్త పేరుకుపోవడం, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ అంశాలపై ఫిర్యాదులు, సేవలు కోసం దరఖాస్తు, వాటి పరిష్కార స్థితిని తెలుసుకోవడానికి ట్రాకింగ్ కూడా ఉంటుందన్నారు. ఫిర్యాదులు, సేవలు పరిష్కారానికి నిర్ణీత గడువు ఉంటుందన్నారు. ఆస్తిపన్ను, నీటి చార్జీలు, ట్రేడ్ లైసెన్సులు, మ్యూటేషన్ ఫీజులు, షాపు లీజులు, అగ్రిమెంట్ ఫీజులు, అడ్వర్టైజ్మెంట్ ట్యాక్స్ లను యాప్ ద్వారా ఇంటి వద్ద నుంచి చెల్లించే అవకాశం ఉంటుందని తెలిపారు. వచ్చే వారం నుండి వార్డు సచివాలయాల వారిగా ప్రజలకు యాప్ డౌన్లోడ్ ఉపయోగంపై మరింత అవగాహన కార్యక్రమాలు చేపడతామని ఆయన చెప్పారు.

# డిఏజిఓలు 60, 61 సవరించాలి

### ఉద్యోగుల పట్ల వివక్షతను విడనాడాలి




**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం విడుదల చేసిన డిఏ ఉత్తర్వులు 60.61లలో ఉన్న వాయిదాల చెల్లింపులు, పించనుదారుల పట్ల చూపిన వివక్షతను తొలగించి సవరణ ఉత్తర్వులు విడుదల చేయాలని ఫ్యాప్టో నాయకులు జె సి రాజు డిమాండ్ చేశారు మంగళవారం మండల కేంద్రంలోఫ్యాప్టో నాయకులు ఉపాధ్యాయులు డిఏజిఓలను సవరించాలని కోరుతూ నిరసన తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నాలుగు కరువుబత్యాలు పెండింగులో ఉంచి ఇచ్చిన ఒక డిఏ బాకాయి చెల్లింపు కూడా తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శించడం సహేతుకం కాదన్నారు. ఫ్యాప్టో నాయకులు ప్రసన్న కుమార్, బొప్పే రవికుమార్ మాట్లాడుతూముఖ్యమంత్రి,మంత్రులు, అధికారులతో చర్చించే సందర్భంలో కనీసం ప్రస్తావనకు రాని అంశాలను డిఏ జిఓ లలో ప్రస్తావించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా డిఏ ద్వారా వచ్చే బకాయిలను పదవీవిరమణ ద్వారా చెల్లిస్తామనటం, ఉద్యోగి మరణిస్తే వారసులకు చెల్లిస్తామనటం సమంజసం కాదని తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నామన్నారు. సిపిఎస్ ఉద్యోగులబకాయిల చెల్లింపు జిఓలో లేకపోవటం, పింఛను దారులకు 2027-28 సంవత్సరంలో 12 వాయిదాల్లో డి ఏ బకాయిలు చెల్లిస్తామని పేర్కొనడం సమంజసం కాదన్నారు. జిఓ 60,61 లను తక్షణమే సవరించాలి. ఉద్యోగులకు డిఏ బకాయిలను వారి పిఎఫ్ ఖాతాలకు జమచేయాలి, సిపిఎస్ ఉద్యోగులకు, పింఛను దారులకు నగదురూపం లో చెల్లించాలని వారు డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు చేశారు. నిరసనలో ఉపాధ్యాయులు వి అప్పారావు, కర్రి శ్రీను, రెడ్డి వేణు రామారావు, శాంతికుమారి, లక్ష్మీ వెంకట్రావు, పోలిపల్లి కృష్ణం నాయుడు తదితరలు పాల్గొన్నారు.

# అక్రమ లేఅవుట్ లపై చర్యలు : ఎంపీడీఓ




**చీపురుపల్లి అక్టోబర్ 21 మేజర్ న్యూస్ :** అనధికార లే అవుట్ పై చర్యలు సిద్ధం.. ఎంపీడీవో సురేష్.. చీపురుపల్లి అక్టోబర్ 21 మేజర్ న్యూస్: మండలంలోని చిననడిపల్లి గ్రామంలో సర్వే నెం 73,92,93,94 లలో అనధికారికంగా ఏర్పాటు చేసిన అక్రమ లేఅవుట్ల్ పై శాఖాపరమైన చర్యలు చేపడతామని ఎంపీడీవో ఇప్పలవలస సురేష్ మంగళవారం విలేకరులకు తెలిపారు. సదరు అనధికార లేఅవుట్ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లడంతో పై విధంగా స్పందించారు. పంచాయతీ, రెవెన్యూ పరంగా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఏర్పాటు చేసిన సదురు లేఅవుట్లో కొనుగోలు, అమ్మకాలు చెయ్యవద్దని స్పష్టం చేశారు. ఈ మేరకు లేఅవుట్ నాలుగు వైపులా హెచ్చరిక బోర్డులను మంగళవారం ఏర్పాటు చేశారు. అక్రమంగా ఏర్పాటుచేసిన లేఔట్ లో ఎవరైనా స్థలాలు కొనుగోలు జరిపినట్లైతే వారికి ఎటువంటి అనుమతులు లభించవని, ప్లాన్ కూడా మంజూరు చేయబడదని హెచ్చరించమన్నారు. సదరు అనధికార లేఔట్ వద్ద వ్రాయబడిన లేఔట్ వివరములలో సంప్రదించవలసిన ఈ మెయిల్ అడ్రస్ నకు నోటీసులు జారీ చేశామన్నారు. సదరు యజమానికి లేఔట్ అభివృద్ధి వెంటనే నిలుపుదల చేయమని , లేనిచో వి ఎమ్ ఆర్ డి చట్టంలో నిబంధనల ప్రాప్తికి చర్యలకు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. లే అవుట్ పరిశీలించిన వారిలో డిప్యూటీ ఎంపీడీవో అప్పలనాయుడు స్థానిక పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

# 43 మందికి సీఎం సహాయనిది చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కోళ్ల




**లక్కవరపుకోట, అక్టోబర్ 20 (మేజర్ న్యూస్) :** ఎస్.కోట నియోజకవర్గ పరిధిలో గల 5 మండలాలకు చెందిన 43 మంది నిస్సహాయ రోగులకు ఎల్ కోట మండల కేంద్రంలో గల టీడీపీ పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే కోల లలిత కుమారి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శికోళ్ల రాంప్రసాద్ ఆధ్వర్యంలో సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు మొత్తంగా 27 లక్షల 17 వేల 186 రూపాయలు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోలలు కుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఎస్.కోట నియోజకవర్గంలో 205 మందికి గాను రూ.1,78,00,000/- చెక్కులును పంపిణీ చేయడం జరిగిందని ప్రజల అవసరాలను గుర్తించి, నేరుగా సహాయం అందించడం కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని ఆమె వివరించారు. సీఎం సహాయనిధి వల్ల పేదలు, మధ్యతరగతి కుటుంబాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు కొత్త ఆశతో ముందుకు సాగగలుగుతున్నారని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఆర్థిక స్థోమత లేని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవినిలా నిలుస్తోందని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి గారు తెలిపారు. ఆర్థిక పరిస్థితి బాగోలేక ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ఎవరు దరఖాస్తు చేసుకున్న వారికి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు నిధులు మంజూరు చేస్తున్నారుఅని పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకటరత్నాజీ, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ రామకృష్ణ, పీఏసీఎస్ ఛైర్మన్ కోళ్ల శ్రీను, డైరెక్టర్ పోతు నాయుడు,గుంటపల్లి దేముడు నాయుడు, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్,మాజీ జేడ్పిటిసి కరెడ్ల ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, విశాఖ పార్లమెంట్ వెలమ సాధికార సమితి కన్వీనర్ లాలం అర్జున్ రావు, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన చందులూరు విద్యార్థులు

**లక్కవరపు కోట, అక్టోబర్ 20 (మేజర్ న్యూస్) :** లకవరపుకోట మండలంలోని చందులూరు గ్రామ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్లూరు శ్రీరాములు తెలిపారు. వై.చరణ్ కుమార్,ఏ. కార్తీక్, సిహెచ్. ఎర్నమ్మ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సగుబండి శివరామకృష్ణ ఉప ప్రధానోపాధ్యాయులు చిన్నం నాయుడు స్టాఫ్ కార్యదర్శి ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందనలు తెలియజేస్తూ రాష్ట్ర స్థాయిలో కూడా పాఠశాల గ్రామం, మండలానికి మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు. ఈ క్రీడాకారులు ఈనెల 8వ తేదీన విజయనగరం విజ్జి స్టేడియంలో జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కృష్ణ, సహ కార్యదర్శులు రాజేష్, రవి ల సమక్షంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల నుండి ఎంపికయ్యారని వీరు ఈనెల 22,23 తేదీలలో పశ్చిమగోదావరి జిల్లాలో జరగబోవు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని శ్రీరాములు తెలిపారు.



# మూడు తరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో...

## – తాత, తండ్రి, మనవడు కూడా ఒకే వృత్తి – ముచ్చర్లవలస గ్రామవాసుల ఘనత







**రామభద్రపురం, అక్టోబరు 14 (మేజర్. న్యూస్) :** ఒకే తరంలో ముగ్గురు ఉపాధ్యాయులుగా సేవలందించడం విశేషం. తాత ఒకప్పుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పనిచేయడం, తండ్రి కూడా మళ్లీ అదే వృత్తిలో ఉపాధ్యాయునిగా పనిచేయడం, తాజాగా మనవడు కూడా ఉపాధ్యాయ వృత్తికి ఎంపిక కావడం అరుదైన విషయం. ఈ సంఘన రామభద్రపురం మండలం మ ఎచ్చర్లవలస గ్రామంలో జరిగింది. ముచ్చర్లవలస గ్రామానికి చెందిన సాసుబిల్లి రామకృష్ణ దేశానికి స్వాతంత్ర్యం రాకముందు 1922వ సంవత్సరంలో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారు. ఆయన పలు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసి పదవీవిరమణ పొంది 2016వ సంవత్సరంలో వరవదించారు. అయితే ఆయన ముగ్గురు కుమారులు కూడా ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడ్డారు. వీరిలో ఇద్దరు పదవీ విరమణ పొందారు. మొదటి కుమారుడు సాసుబిల్లి సుందర్రశ్రీరామ్మూర్తి ఆరికతోట జెడ్పీ పాఠశాల ఉపాధ్యాయడుగా పనిచేసి పదవీవిరమణ పొందారు. రెండవ కుమారుడు సాసుబిల్లి రామానుజల నాయుడు పూసపాటిరేగ మండలం కొప్పెర్ల రెసిడెన్సియల్ పాఠశాలలో ప్రిన్సిపాల్గా పనిచేసి పదవి విరమణ చేశారు. మూడవ కుమారుడు సాసుబిల్లి తిరుపతిరావు ప్రస్తుతం తెలంగాణా రాష్ట్రం నిజామాబాద్లో స్కూల్ అసిస్టెంట్గా ఉపాధ్యాయ వృత్తిలో సేవలందిస్తున్నాడు. ఇదిలా ఉండగా సాసుబిల్లి రామకృష్ణ మనవడు, సాసుబిల్లి సుందర శ్రీరామూర్తి రెండవ కుమారుడైన సాసుబిల్లి వెంకటకృష్ణమోహన్ రత్నాకర్రావు (రత్నాకర్) ఇటీవల డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్గా ఎంపికై బాడంగి జిల్లా పరిషత్ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్గా విధుల్లో చేరాడు.

రత్నాకర్ ఎంమెస్సీ సైకాలజీ, ఎంమెస్సీ మ్యాథ్స్, ఎంఈడీ, పీజీ, బీపీడీ కూడా చేశారు. దీంతో ఒకే వంశంలో మూడు తరాలవారు ఉపాధ్యాయులుగా ఎంపిక కావడంపై గ్రామస్థులు హర్షాతీరేకాలు వ్యక్తం చేశారు. ఈ అరుదైన సంఘటన సాసుబిల్లి వారి కుటుంబంలో జరగడం ఆనందంగా ఉందని టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు, మ ఎచ్చర్లవలస సర్పంచ్ కనిమెరక శంకరరావు ఆనందంగా వ్యక్తం చేసి రత్నాకర్కు అభినందనలు తెలిపారు.

## నేడు నాయుడువలసలో ఉచిత పశువైద్య శిబిరం



**రామభద్రపురం, అక్టోబరు 21, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాయుడువలస గ్రామంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు రామభద్రపురం పశువైద్యాధికారి అప్పల నాయుడు తెలిపారు. గొడ్డుమూతు పశువులకు, ఎదకురాని పశువులకు చికిత్సలు చేసి మందులు అందిస్తామని, ఈ అవకాశాన్ని పాడి రైతులు వినియోగించుకోవాలని కోరారు.

## పబ్లిక్ ప్రాసికూటర్స్ సంఘ కార్యవర్గంలోకి లుంబూరు సోదరులు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పబ్లిక్ ప్రాసికూటర్స్ కార్యవర్గంలోకి పాలకొండ మండలం లుంబూరు గ్రామానికి చెందిన సోదరులు కిమిడి సూర్యకుమార్, కిమిడి చంద్రకుమార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 19న ఈ సంఘ ఎన్నికలు జరిగాయి. విశాఖలోని నాలుగో ఏసీఎం కోర్టు ఏపీపీగా పనిచేస్తున్న కిమిడి సూర్యకుమార్ రాష్ట్ర సహకార్యదర్శిగా, పార్వతీపురం కోర్ట్ ఏపీపీ కిమిడి చంద్రకుమార్ ను రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబరుగానూ నియమించారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకుందుకు ఈ సోదరులు సూర్యకుమార్, చంద్రకుమార్లు కృతజ్ఞతలు తెలిపారు.

# దేశ అంతర్గత భద్రతకు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు

## – విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



**విజయనగరం క్రైమ్, అక్టోబరు 21: మేజర్ న్యూస్ :** పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవంను జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలోగల 'స్మృతి వనం'లో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో అక్టోబరు 21న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు రామసుందర్ రెడ్డి, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఎం.బబిత, జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్లు ముఖ్య అథిదులుగా హాజరై, అమరవీరుల స్మృతి స్థూపం వద్ద పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో ఈ సంవత్సరం అమరులైన 191 మంది పోలీసుల వివరాలతో కూడిన పుస్తకాన్ని పోలీసు బృందం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అందజేయగా, జిల్లా ఎస్పీ పుస్తకాన్ని ఆవిష్కరించగా, విధులు నిర్వహిస్తూ, తీవ్రవాదుల దాడుల్లో మృతి చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది పేర్లును అదనపు ఎస్పీ పి.సౌమ్యలత చదివి వినిపించారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ – దేశంలో మావోయిజం తీవ్రంగా ఉన్న సమయంలో దేశ అంతర్గత భద్రత కోసం, మావోయిస్టుల తీవ్రవాద కార్యక్రమాలను అరికట్టేందుకు వారితో పోరాటం చేసి, ఎంతోమంది పోలీసు అధికారులు, సిబ్బంది తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. వివిధ విభాగాల్లో పని చేస్తున్న పోలీసులు, పారా మిలటరీ దళాలు శాంతిభద్రత పరిరక్షణలో భాగంగా మావోయిస్టులు, తీవ్రవాదులు, సంఘవిద్రోహ శక్తులతో వీరోచిత పోరాటం చేసిన కారణంగా తీవ్రవాద కార్యకలాపాలు తగ్గుముఖం పట్టి, నేడు మనమందరం స్వేచ్ఛగా, శాంతియుతంగా జీవించే అవకాశం కల్పించారన్నారు. ఈ పోరాటంలో ప్రాణాలను కోల్పోయిన పోలీసు కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామని, వారి కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లా లో ఎంతో ధైర్య, సాహసాలతో మావోయిస్టుల చర్యలను ఎదుర్కొంటూ విధులు నిర్వహించి మావోయిస్టుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయి అమరులైన ముద్దాడ గాంధీ, చిట్టిపంతులు చిరంజీవి, షేక్ ఇస్మాయిల్, బి.శ్రీరాములు, ఎస్.సూర్యనారాయణ పోలీసులను వారి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులు అర్పిస్తున్నామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు. అనంతరం, అమరులైన పోలీసులను స్మరించుకొంటూ, అమర వీరుల స్మృతి స్థూపం వద్ద జిల్లా కలెక్టరు రామసుందర్ రెడ్డి, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఎం.బబిత, జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఫస్ట్ అదనపు డ్రిస్టిక్ట్ న్యాయమూర్తి మీనాదేవి, పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కే.నాగమణి, కోరుకొండ సైనిక్ స్కూలు ప్రిన్సిపాల్ కెప్టెన్ ఎస్.ఎస్.శర్మ, స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, ప్రజా ప్రతినిధులు పాలవలస యశస్వి, అదనపు ఎస్పీ సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, విధి నిర్వహణలో అమరులైన ముద్దాడ గాంధీ, చిట్టిపంతుల చిరంజీవిరావు, షేక్ ఇస్మాయిల్ కుటుంబ సభ్యులు, పలువురు డిఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పోలీసు అమర వీరుల స్థూపం వద్ద రీత్లను, పుష్పాలను సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. రిజర్వు ఇన్స్పెక్టరు ఎన్. గోపాల నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు పరేడ్ నిర్వహించగా, పోలీసుల తుపాకుల విన్యాసంతో అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరిస్తూ, రెండు నిమషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా చెల్లపిల్ల సుజాత వ్యవహరించారు. పోలీసు అమరవీరుల కుటుంబాలతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత, జిల్లా కలెక్టరు రామసుందర్ రెడ్డి, ఎమ్మెల్యే అధితి విజయలక్ష్మి, జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మరియు ఇతర పోలీసు అధికారులు మమేకమై, వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని, వారికి పండ్లు, నగదును అందజేసి, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్న భరోసాను కల్పించారు. జిల్లా పోలీసు కార్యాలయం నుండి కలెక్టరు ఆఫీసు జంక్షన్ వరకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది పోలీసు అమరవీరుల సేవలను కీర్తిస్తూ, ర్యాలీ, మానవ హారం నిర్వహించి, నినాదాలు చేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు రామసుందర్ రెడ్డి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఐబిత, జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఫస్ట్ అదనపు డిస్ట్రిక్ట్ న్యాయమూర్తి మీనాదేవి, పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కే.నాగమణి, సైనిక స్కూలు ప్రిన్సిపాల్ కెప్టెన్ ఎస్.ఎస్.శాస్త్రి, స్థానిక ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, విజయనగరం డిఎస్పీ ఇన్చార్జ్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, చీపురుపల్లి డిఎస్పీ రాఘవులు, డిటిసి డిఎస్పీ ఎం.వీరకుమార్, ఎఆర్ డిఎస్పీ ఈ.కోటి రెడ్డి, ఎ.ఓ.శ్రీనివాసరావు, పలువురు సీఐలు, ఆర్ఐలు, డిపిఒ పర్యవేక్షకులు టి.రామకృష్ణ, వెంకటలక్ష్మి, పోలీసు అసోసియేషను రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, పోలీసు అమర వీరుల కుటుంబ సభ్యులు, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.



# గిరిజలకు ఆదాయం కురిపిస్తున్న దుంప జాతి కూరలు





**సీతంపేట అక్టోబర్ 19మేజర్ న్యూస్ :** నాగులచవితి చేసే వారు ఆనవాయితీగా వస్తున్న కూరగాయలు వండడం షారా మాములే. ఐయితే ఏజెన్సీ లోనే పండే సారికండ, సేమ దుంపలు, కంద దుంపలకు భలే గిరాకి. సోమవారం సీతంపేట వారపు సంత రోజు ఐయినప్పటికి ఆదివారమే గిరిజనులు పెద్ద ఎత్తున ఈ దుంపకూరలన్ని సీతంపేట సంత మార్కెట్‌కు తెచ్చారు. విశాఖ, శ్రీకాకుళం, ఇటు పార్లకిమిడితో పాటు కొత్తూరు, పాలకొండ, రాజాం పట్టణ ప్రాంతాలునుండి వ్యాపారులు వచ్చి కొనుగోలు చేస్తుంటారు.

నాగులచవితి తదుపరి సంక్రాంతి పండగకు ఈ లాంటి దుంపజాతి కూరలు కొనుగోలు చేస్తారు. మొత్తం మీద గిరిజనులకు ఈ దుంప కూరగాయలతో పాటు, అరటి కాయలు, అరటి పండ్లు గెలలు సంతకు తెచ్చి అమ్మకాలు చేస్తుంటారు.

# పర్యాటక కేంద్రాల పరిసరాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం

– ఎన్ఆర్ఇజిఎస్ ఏపీడిలు త్రివిక్రమరావు, శ్రీహరిరావులు – జిల్లాలో 15 కిలోమీటర్ల మేర మొక్కలు నాటే కార్యక్రమం – ఎంపీడీవో జి.పైడితల్లి తదితరులు

**గరుగుబిల్లి, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని పర్యాటక ప్రదేశా లలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ లు పాండ్రంకి త్రివిక్ర మరావు, గుంట్రెడ్డి శ్రీహరిరావులు వెల్లడించారు.మండల పరిధిలోని తోటపల్లి ప్రాజెక్టు కుడిమట్టి కట్ట సమీపంలోని ఐటిడిఏ పార్కును పర్యాటక కేంద్రంగా మరింత అభి వృద్ధి చేసేందుకు గాను ఉల్లిభద్ర జంక్షన్ నుంచి సుంకి జంక్షన్ వరకు ఆర్ అండ్ బి రహదారికి ఇరు వైపు లా ప్రస్తుతం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపడుతున్న మొక్కల నాటే కార్యక్రమమును మంగళవారం ఉపాధి హామీ పథకం ఏపీడీలు పాండ్రంకి త్రివిక్రమరావు, గుంట్రెడ్డి శ్రీహరిరావులు పరిశీలిం చారు.అనంతరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు.పార్వతీ పురం మన్యం జిల్లా పరిధిలోని పర్యాటక కేంద్రాల పరిసరాల్లో జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి ఆదేశాల మేరకు మొక్కల నాటే కార్యక్రమ మును చేపడుతున్నామన్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమము పూర్తయిన అనంతరం నిర్వహణ బాధ్యతలను మండల వెలుగు అధికారులకు అప్పగించడం జరుగు తుందని వెల్లడించారు.మహాత్మా గాంధీ



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో పార్వతీ పురం మన్యం జిల్లా పరిధిలోని పర్యాటక కేంద్రాల పరిసరాల్లో దాదా పు 15 కిలోమీటర్ల మేర మొక్కలు నాటే కార్యక్రమంను చేపట్టడం జరుగుతుందని ఏపీడీలు త్రివిక్రమ రావు, శ్రీహరిరావులు తెలిపారు. ఈసమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి ఈ వో పీ ఆర్ డి ఎల్ గోపాలరావు,మండల ఉపాధి హామీ పథకం ఏపీవో ఈశ్వరమ్మ తదితరులు పాల్గొ న్నారు.

## సర్పంచ్ మహేష్ ఆధ్వర్యంలో గ్రావెల్ రహదారి నిర్మాణం

– రావుపల్లిలోని పలు వీధుల్లో గ్రావెల్ రహదారి నిర్మాణం

– గ్రామపంచాయతీ అభివృద్ధికి చర్యలు...సర్పంచ్ మహేష్



**గరుగుబిల్లి, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలోని ఆయావీధుల లో కంకర రహదారుల నిర్మాణముకు గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్)తగు చర్యలు చేపడుతున్నారు.ఇటీవల కురిసిన వర్షాలకు నీరు నిల్వ ఉన్న కారణంగా గ్రామంలోని పినగర్ వద్ద రహదారి బురదమయంగా తయార వడంతో రహదారి మీదుగా వెళ్లే పలువురు ఇబ్బందులకు గురవు తుండేవారు.ఈమేరకు గ్రామ పంచా యతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు (మహేష్) మంగళవారం బురదమయంగా తయారైన రహ దారిని మెరుగుపరిచేందుకు గ్రావెల్ వేయించిన అనంతరం చదును చేశారు.ప్రస్తుతం బురదమయంగా తయారైన రహదారిని మెరుగు పరి చేందుకు సర్పంచ్ మహేష్ తగు చర్యలు చేపట్టడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కంకర రహదారి పనులను మండల ఈఓపిఆర్‌డి ఎల్.గోపాలరావు సర్పంచ్ మహేష్‌తో కలిసి పరిశీలించారు.

## నవగాం సచివాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపిపి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మండలం నవగాం గ్రామంలో మంగళవారం పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ ఆదేశాల మేరకు పాలకొండ మండల పరిషత్ అధ్యక్షులు బొమ్మాలి భానుసుధాకర్ నవగాం గ్రామ సచివాలయమును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగింది. సచివాలయంలోని అటెండెన్స్ మరియు ఇతర రికార్డులను పంచాయతీ సెక్రెటరీ నుంచి తీసుకొని పరిశీలించడం జరిగింది. తదనంతరం సచివాలయ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించి సచివాలయం ద్వారా సచివాలయ పరిధిలోని గ్రామాల ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు గురించి అడిగి తెలుసుకోవడం, అన్ని శాఖలకు సంబంధించినటువంటి సమీక్ష నిర్వహించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండి సత్వరం వారి సమస్యలను పరిష్కరించాలని సూచించడం జరిగింది. సచి వాలయ వాష్రూమ్స్ మరియు కాంపౌండ్ పరిసరాలను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేసి వెంటనే టాయిలెట్ కి సంబంధించిన పనులు మొదలుపెట్టి తమకు తెలియజేయాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గారితో పాటు పాలకొండ మండల పరిషత్ అదనపు అభివృద్ధి అధికారి కృష్ణారావు , పాలకొండ మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు జడ శ్రీధర్ , సచివాలయపరిధిలోని సర్పంచులు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది ఇతర శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## రావుపల్లిలో పరిసరాలు పరిశుభ్రతకు చర్యలు

### సర్పంచ్ బొంతాడ మహేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం

### పరిశీలించిన ఈవోపీఆర్‌డి ఎల్.గోపాలరావు



**గరుగుబిల్లి, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రావుపల్లి గ్రామపంచాయతీలో పరిసరాల పరిశుభ్రతకు గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) తగు చర్యలు చేపట్టారు.ఈమేరకు గ్రామం లోని ఆయావీధుల్లోని పక్కా కాలు వల్లో నుంచి వచ్చిన నీరు పలుచోట్ల నిల్వ ఉండకుండా ఉండేలా గ్రామం శివారుకు తరలిస్తున్నారు.గ్రామ పంచాయతీ పరిధిలో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా పూర్తి స్థాయి లో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) తెలిపారు.గ్రామంలోని చుక్క వీధిలో మంగళవారం పక్కా కాలువలో నీరు నిలువ ఉండకుండా ఉండేలా చేపట్టిన పనులను గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్ తో కలిసి మండల ఈఓపిఆర్‌డి ఎల్.గోపాల రావు పరిశీలించారు.గ్రామంలో పూర్తి స్థాయిలో పారిశుధ్య మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ముఖ్యంగా మంచి నీటి బోరు బావులు,రక్షిత మంచినీటి పథకాల సమీపంలో మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని గ్రామ పంచాయతీ కార్యదర్శికి సూచించారు.

## పెదబోగిల, హద్కో కాలనీ దళిత వీధి సమస్యలపై సిపిఎం పార్టీ బృందానికి తెలియజేసిన కాలనీవాసులు



**సీతానగరం, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ :** మండలంలోని పెదబోగిల మేజర్ పంచాయతీ,హద్కో కాలనీ దళిత వీధిలో రోడ్డుపై మురుగునీరు, నిలువ ఉండటం వల్ల దోమలతో ఇబ్బంది పడుతున్నామని, అధికారులకు నాయకులకు ఎన్నిసార్లు సమస్య తెలియజేసిన పరిష్కారం చేయడం లేదని కాలనీవాసులు సిపిఎం పార్టీ బృంద వద్ద తమ ఆవేదనను వెల్లబుచ్చారు, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గవర వెంకటరమణ ఆధ్వర్యంలో పార్టీ శాఖ సభ్యులు వై, రామారావు పి, చిన్నారావు కాలనీ పరిశీలించారు, కాలనీలో ఏ వీధిలో కూడా సరైన మురుగు కాలువలు లేవని ఉన్నచోట పూర్తిగా మూసుకుపోవడం తో రోడ్డుపైనే మురుగునీరు నిలిచిపోతుందని , తద్వారా దోమలు ఆవాసాలుగా మారాయని, ప్రజలు మలేరియా,డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి వ్యాధులకు గురికావాల్సి వస్తుందని కావున తక్షణమే అధికారులు స్పందించి వారంలో సమస్యకు పరిష్కారం చూపాలని లేకుంటే బాధితులతో ఆందోళన ఉధృతం చేస్తామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో బొంగు గురువులు, పోతుల పార్వతమ్మ, గుడిసి అప్పలస్వామి, పల్లికల రాము, నారాయణమ్మ, గంగ తపెదబోగిల మేజర్ పంచాయతీ,హద్కో కాలనీ దళిత వీధిలో రోదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బోధనేతర కార్యక్రమాల బహిష్కరణ-ఫ్యాప్టో



**సీతానగరం అక్టోబర్ 21 మేజర్ న్యూస్ :** విద్యాబోధనకు ఆటంకం కలిగించే బోధనేతర కార్యక్రమాల బహిష్కరణ కొనసాగుతుందని సీతానగరం మండల ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య తెలిపింది. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎండిఓ ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని మండల ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య బహిష్కరించింది. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారి ఎమ్. వెంకటరమణ కు మెమోరాండం సమర్పిస్తూ భవిష్యత్తులో బోధ నేతర కార్యక్రమాల భహిష్కరణ కొనసాగుతుందని ఫ్యాప్టో నాయకులు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలోఫ్యాప్టో మన్యం జిల్లా అధ్యక్షుడు పి.కూర్మి నాయుడు యుటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి బి,ప్రసాదరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం.గోవిందరావు, ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు పి. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎస్.సత్యం నాయుడు, పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు సిహెచ్ ఈశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శక్తి టీమ్ అవగాహనా కార్యక్రమం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మహిళలు, బాల బాలికల రక్షణ కొరకు రూపొందించబడిన శక్తి యాప్ యొక్క ఉపయోగాలపై అవగాహన కార్యక్రమాన్ని పాలకొండ శక్తి టీమ్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ కృష్ణ సాయి జూనియర్ కాలేజీ పాలకొండ లో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ ఏఎస్ఐ ఝాన్సీ బాయి, మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణ కొరకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఆపదలో ఉన్న సమయంలో 112 నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందగలరని చెప్పారు. సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల పై అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ మంచి, చెడులను గుర్తించి, తల్లితండ్రులను, పెద్దవారిని, ఉపాధ్యాయులను గౌరవిస్తూ మంచి నడవడికతో బాధ్యతగల పౌరులుగా ఎదగాలని ఆకాక్షించారు. బాలబాలికల రక్షణ కోసం 1972 సైబర్ క్రైమ్ కొరకు 1930 నంబర్లను సంప్రదించాలని తెలియ చేశారు.తదుపరి ప్రకృతాంబ గారు సెల్ఫ్ డెఫన్స్ టెక్నిక్స్ విద్యార్థులకు నేర్పించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు , మహిళా ఏఎస్ఐ జి ఝాన్సీ భాయ్, హెడ్ కానిస్టేబుల్ సి.హెచ్.ప్రకృతాంబ, పిసిలు గిరి ప్రసాద్, శోభారాణి పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి పండుగ వేడుకలు



**గరుగుబిల్లి, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో సోమవారం రాత్రి దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈమేరకు దీపావళి పండుగ సందర్భంగా గోగు కర్రలతో కట్టిన కర్రల బొద్దును వెలిగించి మతాబులు వెన్నముద్దలు, కాకర పువ్వొత్తులు, తదితర మతాబు సామానును కాల్చుతూ ఆనందంగా గడిపారు.ఈమేరకు మండల పరిధి లోని గరుగుబిల్లి, రావుపల్లి, బురద వెంకటాపురం, గొట్టివలస, కొత్తపల్లి,కొత్తూరు శివ్వాము, చిలకాం, దత్తివలస, సాంబన్నవలస, ఖడ్గవలస,సంతోషపురం తదితర గ్రామ పంచాయతీల్లో దీపావళి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# మనం మానవత్వం లేని సమాజంలో నివసిస్తున్నామంటే సిగ్గుపడాలి

### అపస్మారక స్థితిలో ఉన్న మహిళలను చూసి చలించి పోయిన ఎస్ఐ రమేష్



**బొబ్బిలి, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ :** మండుటెండలో ఒక మహిళ కిందపడి, నోట్లోంచి రక్తం కక్కుకుంటూ, అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయి, సహాయం కోసం ఎదురుచూస్తూ ఉన్న సమయంలో, కనీసం ఆ త్రోవలో వెళ్తున్న ఏ ఒక్కరూ కూడా స్పందించకపోవడం చాలా దారుణమైన పరిస్థితి. బొబ్బిలి టౌన్ పరిధిలో గల, గొల్లపల్లి ఆటో స్టాండ్ వద్ద జరిగిన ఈ హృదయ విదారక సంఘటన మానవత్వానికి మాయని మచ్చగా చెప్పవచ్చు. నాలుగు రోడ్ల జంక్షన్లో, ఎంతోమంది జనాలు సంచరిస్తుంటున్నటువంటి ప్రాంతంలో, ఏ ఒక్కరు కూడా స్పందించకపోవడం చాలా దారుణం అని చెప్పవచ్చు. విధి నిర్వహణలో భాగంగా, అటువైపు వెళ్లి వస్తున్నటువంటి బొబ్బిలి టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్ ఆ హృదయ విచారక సంఘటన చూసి, చలించిపోయి,వెంటనే ఆమెకు సపరియలు చేయడం మొదలుపెట్టి,108 అందుబాటులో లేకపోవడంతో,హుటాహుటిన ఆటోలో బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.అయితే అప్పటికే సమయం మించి పోవడంతో, ఆమె ఆసుపత్రికి చేరేలోపే మరణించడం జరిగింది.మానవతా దృక్పథంతో స్పందించిన ఆయన ఆటో డ్రైవర్ కు తన డబ్బులు ఇవ్వటం జరిగింది. అంతేకాకుండా ఆమె దహన సంస్కారాలకు కూడా కొంత డబ్బును ఆటో డ్రైవర్ కు ఇవ్వటం జరిగింది. నిజంగా ఎస్సై రమేష్ యొక్క మానవత్వానికి ప్రతి ఒక్కరు అభినందించాలి.

# సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ : ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, అక్టోబర్ 21: మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు మంగళవారం బొబ్బిలి కోటలో ప్రజా దర్బార్ హాల్ లో సమావేశం నిర్వహించారు. బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే బేబీ నాయన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. బొబ్బిలి పట్టణ టీడీపీ నాయకులు, నాలుగు మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు తమ పరిధిలో ఉన్న సమస్యలను మరియు కొందరు నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే బేబినాయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భాగంగా, బొబ్బిలి ఏఎంసీ కళాసీ సంఘం సభ్యులు మున్సిపల్ చైర్మన్ శ్రీ రాంబర్కి శరత్ తో కలిసి వచ్చి ఎమ్మెల్యే కు సమస్య విన్నవించగా, సంబంధిత అధికారితో మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అనంతరం, పేద బ్రాహ్మణ విద్యార్థుల కోసం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంఘ సమాఖ్య వారు ఏర్పాటు చేయనున్న జాబ్ మేళా పోస్టరును ఎమ్మెల్యే బేబీనాయన ఆవిష్కరించారు.

# ఉపాధి వేతనదారులకు ఈకేవైసి త్వరితగతిన పూర్తి చేయాలి

**– ఉపాధి హామీ పథకం ఏపీ డి పాండ్రంకి త్రివిక్రమరావు వెల్లడి – కొత్త విధానం అమల్లోకి తెచ్చిన ప్రభుత్వం...ఏపీడి శ్రీహరి రావు**



**గరుగుబిల్లి, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పను ల్లో పాల్గొంటున్న వేతనదారులకు సంబంధించిన ఈ కే వై సీ ని క్షేత్ర సహాయకులు త్వరితగతిన పూర్తి చేయాల్సి ఉందని పార్వతిపురం మన్యం జిల్లా ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ పాండ్రంకి త్రివిక్రమరావు వెల్లడించారు.మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకులు మరియు క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ పాండ్రంకి త్రివిక్రమరావు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో నకిలీ హాజరుకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు.ఇందులో భాగముగా ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారు లకు సంబంధించిన జాబ్ కార్డుల్లో ఉన్న ప్రతి ఒక్కరికి ఈకెవైసి తప్పని సరి అని తెలిపారు. ఉపాధి హామీ పథకం ఏపీడి గుంట్రెడ్డి శ్రీహరిరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారుల కు సంబంధించిన జాబ్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేసి ఈకేవైసీ ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు క్షేత్ర సహాయకులు తగు చర్యలు చేపట్టా లన్నారు. ప్రభుత్వం ప్రస్తుతం ప్రవేశ పెట్టిన ఈ కె వై సి విధానం వల్ల అసలైన వేతనదారులు మాత్రమే పనులకు హాజరు కావలసి ఉంద న్నారు.ఈసమావేశంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ ఈశ్వరమ్మ మండల ఉపాధి హామీ పథకం జేఈ డి.తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టండి : కలెక్టర్ రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎక్కడా ఇసుక అక్రమ రవాణా, తవ్వకాలు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాల్లోని చిన్నచిన్న నదులు, గెడ్డల్లో అనుమతి పొందిన థర్డ్ ఆర్డర్ రీచుల్లో దొరుకుతున్న ఇసుక ఆయా గ్రామాల అవసరాలకు మాత్రమేనని, ఇతర ప్రాంతాలకు రవాణా చేయడానికి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. వారికి ఇస్తున్న కూపన్లపై తప్పనిసరిగా తేదీ, పంచాయితీ కార్యదర్శి సంతకం ఉండాలని ఆదేశించారు. ఇలాంటి రీచుల్లో ఎక్కడా ఇసుక తవ్వకానికి మిషన్లు వాడకూడదని, వాడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇష్టానుసారం ఇసుక తవ్వకాలు చేయకుండా, అనుమతి పొందిన 48 థర్డ్ ఆర్డర్ ప్రదేశాల్లోనే ఇసుక తవ్వకాలు జరపాలని ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం ఇసుక లభ్యత, డిమాండ్‌పై సమీక్షించారు. థర్డ్ ఆర్డర్ రీచ్‌లు 48 ఉన్నాయని, రెండు స్టాకు పాయింట్ల ద్వారా నాణ్యమైన ఇసుకను శ్రీకాకుళం జిల్లానుంచి తెప్పించి అందుబాటులో ఉంచామని జాయింట్ కలెక్టర్ ఎస్. సేధుమాధవన్ వివరించారు.

# రోడ్డు పనులు పూర్తి కోసం ఉరితాళ్లుతో నిరసన



**దేవరాపల్లి, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** అసంపూర్తిగా నిలిచిపోయిన బ్రిడ్జి, రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని, పెండింగ్ బిల్లులు బకాయిలను విడుదల చేయాలని మంగళవారం మండలంలోని ఆదివాసి గిరిజనులు ఉరితాళ్ళు మెడకు బిగించుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. వీరికి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న పాల్గొని మాట్లాడారు. వాలాబు పంచాయతీలో అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్లు, బ్రిడ్జి పనులను వెంటనే పునః ప్రారంభించాలని కాంట్రాక్టర్లుకు ప్రభుత్వం బకాయి పడ్డ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పల్లె పండగ నిధులతో చేసిన పనులకు నేటి వరకు బిల్లులు మంజూరు కాలేదని మండిపడ్డారు. గతంలో బుచ్చంపాలెం, బొడ్డగుమ్మి, కోనాం, కోడాపల్లి, బొర్ర చింత, తుమ్మలపాలెంకు 10 కోట్లు విలువ చేసే రోడ్ల పనులను చేపట్టడం జరిగిందని, కాంట్రాక్టర్లకు కేవలం కోటి 70 లక్షలు మాత్రమే మంజూరు చేశారని ఆయన తెలిపారు. సకాలంలో నిధులు మంజూరు కాకపోవడంతో రోడ్ల పనులు నిలిపేశారని ఇది కూటమి అసమర్ధత పాలనకు నిదర్శనమని దుయ్యబట్టారు. ప్రభుత్వం వెంటనే నిలిచిపోయిన రోడ్లు పనులను బకాయి పడ్డ నిధులను విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డి. శంకర్రావు, ఎర్రకయ్య, కె. ఈశ్వరరావు, కె. పైడితల్లి సిహెచ్ లక్ష్మణ, నూకాలు, సిహెచ్ చినదేముడు, మామిడి దేవుడు, ఇరటా గోపాల్, బి నాగేశ్వరరావు, కె. రాముడు, కె దేవుడు, సిహెచ్. రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారు ఆలయం వద్ద స్వామీలకు భవానిలకు నిత్య అన్నసంతర్పణ కార్యక్రమం



**అచ్చుతాపురం, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** చోడపల్లి గ్రామంలో ప్రారంభమైన అన్న కార్యక్రమం ముఖ్యఅతిథిగా ఎలమంచిలి ఎమ్మెల్యే ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అచ్చుతాపురం మండలంలో చోడపల్లి గ్రామంలో వెలిసియున్న చూడమాంబిక అమ్మవారి ఆలయం వద్ద కార్తీక మాసం సందర్భంగా నాలుగో సంవత్సరం ప్రారంభం చేశారు మాలధారణం చేసిన అయ్యప్ప భవాని లకు అన్న సమారాధన కార్యక్రమ ఎలమంచిలి ఎమ్మెల్యే సుందర్ విజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో చోడపల్లి గ్రామ సర్పంచ్ గండి బోయిన భాను వెంకట్ కాకి నూకరాజు ఒడిసిల సన్యాసినాయుడు గెద్దాడ నూకరాజు లీల మోహన్రావు పట్టణాల భీమేశ్వరరావు కాక అవతారం కాకి శంకర్రావు పీఠం స్వామీలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పివి రమణ జయంతి వేడుకలు



**మునగపాక, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** విలువలకు ఆదర్శాలకు నిజాయితీగా రాజకీయాలు చేసిన ఆదర్శ నాయకుడు పీవీ రమణని పలువురు వక్తలు కొనియాడారు మునగపాకలో సోమవారం పివి రమణ106 జయంతి వేడుకలను ఆయన అభిమానుల ఆధ్వర్యంలో జరిగాయి ఈ సందర్భంగా దివంగత పివి రమణ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు సేవలను కొనియాడారు పివి రామన్ సేవలో నేటి తరానికి ఆదర్శం అని పలువు కొనియాడారు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డుకు పివి రమణ మార్గం కింద పేరు పెట్టడం జరుగుతుందన్నారు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సహకారంతో అనకాపల్లి జిల్లా కేంద్రంలో పివి రమణ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలుతీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి,ఆర్ ఈ సి ఎస్ మాజీ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, పెంటకోట విజయ్, టెక్కలి పరుశురాం, దొడ్డి శ్రీనివాసరావు,మాజీ ఎంపీపీలు ఆడారిమంజు,మొల్లేటి సరళ, పి వి రమణ కుటుంబ సభ్యులు పెంటకోట కృష్ణ బొడ్డేడ రత్నం , స్వరూపు, కూటమి నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా పెదిరెడ్డి చిట్టిబాబు పుట్టినరోజు వేడుకలు



**పాయకరావుపేట, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, తుని నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు పెదిరెడ్డి చిట్టిబాబు పుట్టినరోజు వేడుకలు పాయకరావుపేట శ్రీ లక్ష్మీ గ్రాండ్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.కూటమి నాయకులు, టిడిపి కార్యకర్తలు,చిట్టిబాబు అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొని పెదిరెడ్డి చిట్టిబాబు చేత కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శాలువా,గజమాల,పూలదండలతో చిట్టిబాబుని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పెదిరెడ్డి చిట్టిబాబు అభిమానులు మాట్లాడుతూ తమ నాయకుడు భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# డివిజన్ స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ చూపిన కొత్తకోట

### : హైస్కూల్ క్రీడాకారులు

**రావికమతం, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** డివిజన్ స్థాయి ఆటల పోటీలలో ను కొత్తకోట హైస్కూల్ విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17,18న మండల స్థాయిలో జరిగిన ఆటల పోటీల్లో కొత్తకోట హైస్కూల్ కి చెందిన 20 మంది బాలికలు వివిధ క్రీడల్లో ఉత్తమ



ప్రతిభ కనబరచడంతో డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికైన విషయం తెలిసిందే. వీరు మంగళవారం నర్సీపట్నం గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో పాల్గొన్నారు. దీనిలో అండర్ 14 వాలీబాల్ జిల్లా స్థాయి పోటీలకు పి హేమశ్రీ,, రమ్యశ్రీ లు ఎంపికయ్యారు. అలాగే అండర్ 17 విభాగంలో జె కె ఎస్ ఎల్ దేవి, అనురాధ లు ఎంపికయ్యారు. కబాడీ పోటీలకు అండర్ 14 విభాగంలో పడాల హిమశ్రీ, అండర్ 17 విభాగంలో జే కే ఎస్ ఎల్ దేవి లు ఎంపికైనట్టు క్రీడల కోఆర్డినేటర్ వెంకటరమణ ప్రకటించారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిలు హెచ్ఎం రాజకుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు ఆనంద్ లు అభినందించారు.

# ఐటీ కంపెనీలు ఘనత కూటమి ప్రభుత్వానిదే



**మునగపాక, నవంబర్ 21, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన టిడిపి కార్యాలయంలో వెంకటాపురం, గంటవానుపాలెం పంచాయతీ నాయకులతో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించడమైనది ఈ సమావేశం తాలూకా ముఖ్య ఉద్దేశం ప్రతి కార్యకర్త మన నాయకులు నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర అభివృద్ధికై సమిష్టి గా కృషిచేసి ఈరోజు మంచి మంచి ప్రాజెక్టులు మన రాష్ట్రానికి తీసుకురావడం జరుగుతుంది కాబట్టి మనందరం కూటమి ధర్మం కాపాడుతూ సమిష్టిగా పనిచేయాలని మండల పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్ అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, కడియం అనురాధ, ఉల్లూరి నూక నరసింగ రావు,మండల మహిళా అధ్యక్షురాలు రాబాక మాలతి ఐటీడీపీ అధ్యక్షులు పెంటకోట శ్రీరామ్మూర్తి క్లస్టర్ ఇంచార్జిలు కాండ్రేగుల శంకర్ ,మొల్లేటి గణేష్ పలమరశెట్టి ప్రసాదు ఆళ్ల సాంబశివ దాడి గంగాజీ దాడి జగన్నాథరావు చిన్ని దేవి అడిగా వెంకటరమణ శ్రీను పృధ్వి తదితరులు పాల్గొన్నారు

# అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఏరో ఎడిషన్

**విశాఖపట్నం, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) ఈరోజు అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఏరో ఎడిషన్‌ను ఆవిష్కరించింది. ఇది టయోటా ప్రసిద్ధ ఎస్‌యూవీకి మరింత పేరు ప్రఖ్యాతులు, ప్రీమియం అప్పీల్‌ను తీసుకువచ్చే పరిమిత ఎడిషన్ స్టైలింగ్ ప్యాకేజీ. రోడ్డుపై హైరైడర్‌ను ఉనికిని పెంచడానికి రూపొందించబడిన ఏరో ఎడిషన్. అధునాతనత, వ్యక్తిత్వం, ఆధునిక సౌకర్యాన్ని కోరుకునే కస్టమర్ల ఆకాంక్షలను తీర్చడానికి బోల్డ్ ఈస్తటిక్స్ ను రిఫైన్డ్ డీటేలింగ్‌తో మిళితం చేస్తుంది. ప్రత్యేక స్టైలింగ్ ఫీచర్లు అన్ని హైరైడర్ గ్రేడ్‌లలో అందుబాటులో ఉన్నాయి ఫ్రంట్ స్పాయిలర్ కొత్త ఫ్రంట్ స్పాయిలర్ జోడించడంతో ఎస్‌యూవీ బోల్డ్ క్యారెక్టర్ పెరుగుతుంది. ఇది మరింత పదునైన, దూకుడుగా ఉండే వైఖరిని ఇస్తుంది. రియర్ స్పాయిలర్ శైలి, పనితీరు రెండింటికీ అనుగుణంగా రూపొందించబడిన ఈ కొత్త రియర్ స్పాయి లర్ ఏరోడైనమిక్ సామర్థ్యానికి దోహదపడుతూనే స్పోర్టీ అప్పీల్‌ను పెంచుతుంది. సైడ్ స్కర్ట్స్ కొత్తగా రూపొందించిన సైడ్ స్కర్టులు డైనమిక్, లో-స్లంగ్ ప్రొఫైల్‌ను సృష్టించే ఫ్లోయింగ్ లైన్‌లను జోడిస్తాయి. ఇది ఎస్‌యూవీ ప్రీమియం, పనితీరు-ప్రేరేపిత రూపాన్ని మరింత పెంచుతుంది. ప్రత్యేక స్టైలింగ్ ప్యాకేజీ ఉపకరణాలు రూ.31,999/- అదనపు ధరకు లభిస్తాయి. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని టయోటా డీలర్‌షిప్‌లలో అందించబడతాయి. 2022లో ప్రారంభించినప్పటి నుండి, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ భారతీయ ఎస్‌యూవీ కొనుగోలుదారులలో వేగం గా ప్రజాదరణ పొందింది. ఇటీవల 168,000 యూనిట్ అమ్మకాల మైలురాయిని అధిగమించింది.



# కొత్త నీటితో ఉరకలేస్తున్న శారదా నది

**దేవరాపల్లి, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** మండలంలోని రైవాడ జలాశయంలో వరద ఉధృతి పెరగడంతో శారదా నదిలోకి వరద నీటిని విడుదల చేస్తున్నారు. గత మూడు రోజులు నుంచి జలాశయం మూడు గేట్లు తెరిచి నీటి విడుదలను కొనసాగించడంతో వరద నీటితో శారదా నది



ఊరకలేస్తుంది. దేవరాపల్లి మండలం రైవాడ జలాశయం నుంచి అదనపు వరద విడుదల చేయడంతో దిగువ శారదా నదిలో వరద నీరు ఉదృతంగా ప్రవహిస్తుంది. దేవరాపల్లి, తెనుగుపూడి, వెంకటరాజపురం, తిమిరాం, కలిగొట్ల, బోయిలకింతాడ ప్రాంతాల మీదుగా వరద నీరు జోరుగా ప్రవహిస్తుంది. వరద నీటితో పరవళ్లు తొక్కుతున్న శారదా నదిని ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు. రైవాడ జలాశయం రెగ్యులేటింగ్ గేట్లు వద్ద వరద నీరు పాల నురగల పొంగి ప్రవహించడంతో అక్కడే దృశ్యం పర్యాటకుల్ని అలరిస్తుంది. కొత్త నీటితో కళకళలాడిన రైవాడ జలాశయాన్ని తిలకించేందుకు సందర్శకుల తాకిడి పెరిగింది.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హరిపాలెం నాయకులతో సమావేశమైన

**: ప్రగడ నాగేశ్వరరావు**




**అచ్చుతాపురం, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హరిపాలెం గ్రామ ముఖ్య నాయకులతో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీ ప్రగడ నాగేశ్వరరావు గారు మరియు మండల అధ్యక్షులు పీల తులసీరామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హరిపాలెం గ్రామ ఉత్సవ కమిటీ చైర్మన్ గా మారిశెట్టి ప్రసాద్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాంద్రేగుల సూర్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి కాంద్రేగుల అప్పారావు, కాంద్రేగుల జోగినాయుడు, కాంద్రేగుల వెంకటరమణ, మారిశెట్టి అప్పలనాయుడు, కాంద్రేగుల రమణ తదితరులు పాల్గొన్నారు

# పల్లెల్లో ఘనంగా దీపావళి సంబరాలు



దేవరాపల్లి, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ : మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో ఘనంగా దీపావళి వేడుక సంబరాలు అంబరాన్ని అంటాయి. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం రాత్రి ఉమ్మడి కుటుంబ సభ్యులు, ప్రజలు దీపావళి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. తమ ఇంటి ఇలవేల్పులైన పేరంటాలకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు పెట్టారు. ఈ సందర్భంగా పిల్లలు, పెద్దలు బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో భాగంగా పిండివంటలు గుమగుమలాడాయి. దీపావళి పండగ నేపథ్యంలో గ్రామాలలోని పలు ఆలయాలను దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

# పాల్తేరు గ్రామాన్ని సందర్శించిన జిల్లా పరిషత్ సీఈవో



**పాయకరావుపేట ,అక్టోబర్ 21, మేజర్ న్యూస్:** మండలంలోని పాల్తేరు గ్రామాన్ని మంగళవారం జిల్లా పరిషత్ సీఈవో పి.నారాయణమూర్తి సందర్శించారు.చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు,శానిటేషన్, త్రాగునీరు, 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోసల కృష్ణ, ఎంపీడీవో పి.విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ పార్టీ బొడ్డేడకు దీపావళి శుభాకాంక్షలు

**– వైఎస్ఆర్ పార్టీ యువ నాయకులు**



అచ్చుతాపురం అక్టోబర్ 21 మేజర్ న్యూస్..అనకాపల్లి పార్లమెంట్ వైయస్సార్ పార్టీ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ ని జిల్లా యువజన కార్యవర్గ నాయకులు పిన్నమరాజు రవీంద్ర కి దీపావళి శుభాకాంక్షలు తెలియజేయుటకు నరేంద్రపురం యువ నాయకులు చందక శ్రీనివాసరావు యువజన నాయకులు భోజ నూకేష్ యూత్ అధ్యక్షులు ధూళి తాతయ్య ఎక్స్ పాల సంగ అధ్యక్షులు ధూళి బాలకృష్ణ యాదవ్ సంఘ సభ్యులు కిల్లాడి చినబాబు ఎక్స్ స్కూల్ చైర్మన్ కలిగట్ల చెన్నకేశవరావు సోషల్ మీడియా ప్రగడ శ్రీనివాసరావు సోషల్ మీడియా భోజ తులసి చెర్లోపాలెం పంచాయితీ నరేంద్రపురం వైఎస్ఆర్సిపి నాయకులు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు

# బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగా పలకా రవి



అనకాపల్లి, అక్టోబర్ 21, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా అనకాపల్లి పట్టణానికి చెందిన పలకా రవి నియమించారు ఈ మేరకు ఈ నియామక పత్రాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పలకారవి మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతను అప్పగించిన అధ్యక్షులు మాధవ్ కి, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ కి, జిల్లా అధ్యక్షులు పరమేశ్వర రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. అనకాపల్లి జిల్లాలోని అన్ని గ్రామాల్లో పార్టీ బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తీసుకు వెళ్లి ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు బొడ్డేడ నాగేశ్వరావు, గొర్లి రామనాయుడు, సీనియర్ నాయకులు గంగుపాం నాగేశ్వరరావు, సాయి తదితరులు పాల్గొన్నారు .

# సిఐటియు ఆల్ ఇండియా 18వ మహాసభలను ఆటో కార్మికులు జయప్రదం చేయాండి



**అచ్చుతాపురం, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** ఆటో కార్మికుల జనరల్ బాడీ సమావేశం ఈ రోజు అచ్చుతాపురంలో జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము, మండల కన్వీనర్ కూంద్రపునాయుడు మాట్లాడుతూ డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరిగే సిఐటియు ఆల్ ఇండియా మహాసభలో ఆటో, మోటార్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని మోటారు కార్మికులకు శిక్షలు, పెనాల్టీలు పెంచి స్వయం ఉపాధితో అప్పులు చేసి బ్రతుకుతున్న ఆటో కార్మికులకు శ్రీ శక్తి పథకంతో ఆటో కార్మికుల జీవితాలు నష్టపోతున్నాయని వీరికి సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు ఏర్పాటుచేసి మోటారు కార్మికులను ఆదుకోవాలని సిఐటి ఆల్ ఇండియా మహాసభ సందర్భంగా జరిగే బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఆటో యూనియన్ అధ్యక్షులు డి చండీ, ఉపాధ్యక్షులు టి రాజు, కార్యదర్శి ఏ అప్పారావు, కోశాధికారి డి డి సన్నీబాబు,దుర్గా, మురళి, కుమార్,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొత్తకోటలో విద్యుత్ సరఫరా కు అంతరాయం

రావికమతం అక్టోబర్ 21 మేజర్ న్యూస్: మండలంలో కొత్తకోట సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా పాక్షికంగా నిలిపివేస్తున్నామని నర్సీపట్నం ఎంపీడీసీఎల్ ఆపరేషన్ ఇఇ అప్పారావు, మండల అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు లు తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాలకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా కు అవసరమైన



బ్రేకర్స్ సబ్ స్టేషన్ లో అమర్చుతున్నందున ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

# హరిపాలెం ఉత్సవ కమిటీ చైర్మన్ గా మారిశెట్టి ప్రసాద్




అచ్యుతాపురం, అక్టోబర్ 21 మేజర్ న్యూస్ అచ్యుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హరిపాలెం గ్రామ ముఖ్య నాయకులతో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, మరియు మండల అధ్యక్షులు పీల తులసీరామ్, ఆధ్వర్యంలో హరిపాలెం గ్రామ ఉత్సవ కమిటీ చైర్మన్ గా మారిశెట్టి ప్రసాద్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాంద్రేగుల సూర్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి కాంద్రేగుల అప్పారావు, కాంద్రేగుల జోగినాయుడు, కాంద్రేగుల వెంకటరమణ, మారిశెట్టి అప్పలనాయుడు, కాంద్రేగుల రమణ తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యూరు జడ్పిటిసి హత్యకు నిరసనగా ధర్నా

**- నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత**

**- పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు**

**- మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి నేతృత్వంలో న్యాయం కోసం ధర్నా**



**నర్సీపట్నం, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** నర్సీపట్నంలో సంచలనం సృష్టించిన కొయ్యూరు జడ్పిటిసి హత్య ప్రజల్లో ఆందోళన కలిగించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వారా నూకరాజు హత్యకు నిరసనగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఉదయం నుండి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు, మాజీ శాసన సభ్యురాలు భాగ్యలక్ష్మి, ఈ ధర్నాకు నాయకత్వం వహించారు. కోయ్యూరు మండలం నుంచి, అల్లూరి సీతా రామరాజు జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ధర్నాలో పాల్గొన్నారు. హత్యకు కారకులైన వారిని , హత్యను ప్రేరేపించారని అనుమానం ఉన్న అజయ్ కుమార్ ను తక్షణం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అధికార యంత్రాంగం భూ వివాదానికి సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జడ్పిటిసి హత్య ను నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వార నూకరాజు కుటుంబానికి న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. హత్యకు గురైన వార నూకరాజు భార్య మాట్లాడుతూ నా భర్త కొయ్యూరు జడ్పీటీసీ నూకరాజు హత్య వెనుక అజయ్ కుమార్ హస్తం ఉందని అతని భార్య గంగమ్మ తెలిపారు. సొంత ఊర్లో స్థలం అమ్మి కోటి రూపాయలు పెట్టి భూమి కొనుగోలు చేశామని పేర్కొన్నారు. పొలంలోకి వెళ్తే దాడులు చేస్తున్నారని పోలీసులకు చెప్పినప్పటికీ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై తన భర్త అనేకసార్లు బాధపడ్డారని పేర్కొన్నారు. న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సీఐ కనీసం ఫోన్ ఎత్తలేదని ఆరోపించారు.

# భోగాపురం జంగులూరు పంచాయతీల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం

**- ఎలమంచిలి నియోజవర్గ వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ కర్ణం ధర్మ శ్రీ**



**అచ్చుతాపురం, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం, అచ్యుతాపురం మండలం బోగాపురం, జంగులూరు గ్రామ పంచాయతీ లలోలి యలమంచిలి నియోజకవర్గం, వైయస్సార్సీపీ, సమన్వయకర్త గౌ,, కరణం ధర్మశ్రీ,, మాట్లాడుతూ, మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ, బాబు షూరిటీ మోసం గ్యారంటీ, గ్రామ కమిటీలు పూర్తి చేయాలి,అన్నారు గ్రామ స్థాయి నుండి కార్యకర్తలు మరింతగా ఉత్సాహం గా ముందుకు రావాలనిలి రైతు బిడ్డలు విధ్యావంతులుగా ఎదగాలని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాహిళలుకు ఎనలేని సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత వైయస్సార్సీపీ పార్టీ దక్కుతుంది అని అన్నారులి , ఈ యొక్క కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకర్రావు, ఎంపీపీ కోనా సంధ్య లచ్చనాయుడు, జడ్పిటిసి లాలం రాంబాబు,కో ఆప్షన్ జడ్పిటిసి నర్మాల కుమార్, భోగాపురం సర్పంచ్ లాలం పైడికొండ, జంగులూరు సర్పంచ్ కూండ్రపు సత్యారావు,సర్పంచ్ గొర్లె నూకరాజు, సర్పంచ్ ధర్మారెడ్డి నాయుడు బాబు , ధర్మ రెడ్డి సత్య, మాడెం సూరి అప్పారావు,ఓబుల్ రెడ్డి కృష్ణ, కూండ్రపు శ్రీనివాసరావు, శరగడం రాము, ఈ యొక్క కార్యక్రమంలో కార్యకర్తలు గ్రామస్తులు విజయవంతం చేశారు అలాగే గ్రామ కమిటీలు, బాబు షూరిటీ - మోసం గ్యారంటీ, మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకి వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి చేపట్టిన కోటి సంతకాలు ప్రజా ఉద్యమం భాగంలో కార్యకర్తలు వైఎస్ఆర్సిపి విద్యార్థులు మహిళలు కార్యకర్తలు వైఎస్ఆర్సిపి అభిమానులు కుటుంబ సభ్యులు భోగాపురం, జంగులూరు పంచాయతీలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్ని విజయవంతం చేశారు.

# పాలిటెక్నికల్ కళాశాల కొనసాగింపుకు ఎమ్మెల్యే కొణతాల కృషిని మరువలేము

**: అధ్యాపకులు విద్యార్థులు**



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** కసింకోట రాజీవ్ గాంధీ ఆర్.ఇ.సి.ఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో సిబ్బంది విద్యార్థులు అంతా, కళాశాల సిబ్బంది జీతభత్యాలు మరియు ఇతర నిర్వహణ ఖర్చులను ఏపీ ఈపీడీసీఎల్ నుండి మంజూరు చేయించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కృషి ని మరువలేమని పాలిటెక్నికల్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు అన్నారు.ఏపీ ఈపీడీసీఎల్ ఉన్నతాధికారులను ఒప్పించి, కళాశాల సిబ్బంది తాలూకా 08 నెలల జీతాల బకాయిలను చెల్లింపు చేయించిన అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కి కృతజ్ఞతలు - ధన్యవాదాలును మంగళవారం కళాశాలలో అధ్యాపకులు విద్యార్థులతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. ఉమా శంకర్ మాట్లాడుతూ 2024 నుంచి కళాశాలలో నిధుల లేమి వలన కళాశాల నిర్వహణ అనుమతి మంజూరుకు కొణతాల రామకృష్ణ వారి స్వంత నిధుల నుంచి మూడు లక్షల రూపాయలను సాంకేతిక విద్యాశాఖ వారికి ఫీజుగా చెల్లించారనీ అన్నారు. తమ తమకు వేతనాలు రావడానికి సహకరించినజిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ కి, ఏపీ ఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీ తేజ్ కి, సూపరింటెండింగ్ ఇంజినీర్ జి ప్రసాద్ కి, రెస్కో డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామకృష్ణ కి కృతజ్ఞతలు 0 తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రిన్సిపల్ కె శివ , జనరల్ సెక్షన్ విభాగాధిపతి గణేష్ , ఎలక్ట్రికల్ విభాగాధిపతి రమణ కుమార్ , కార్యాలయ పర్యవేక్షణ అధికారి కె శివరామ్ , అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత




**పాయకరావుపేట, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వెంకటనగరం గ్రామ పంచాయతీ రాజానగరంకు చెందిన నాయుడు బాబ్జి రూ.31,921,కొడా లోకేష్ కు రూ.30,100 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు అందించారు.ఈ కార్యక్రమంలో వంకా శివ,వంకా హరి,తెలుగు యువత అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,అది రాజన్, పారా గాలి బాబు,నాయుడు కోటయ్య,కొడా జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో డివిజనల్ స్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభం

**- చదువుతో పాటు క్రీడలూ ముఖ్యమే: టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్**

**నర్సీపట్నం, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాఠశాలల క్రీడాకారుల ఎంపిక పోటీలు నర్సీపట్నంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. నర్సీపట్నం ఏపీఆర్ఈఐఎస్ గ్రౌండ్స్‌లో ఈ డివిజనల్ స్థాయి క్రీడల ప్రారంభోత్సవం జరిగింది. ఈరోజు బాలికలకు, రేపు బాలురకు, మరియు ఎల్లుండి బాలుర, బాలికలకు అథ్లెటిక్స్ ఎంపికలు జరుగుతాయి. ఈ పోటీలను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ గారు లాంఛనంగా ప్రారంభించారు. ఆయన బాలికల కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో పోటీలను ప్రారంభించి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అత్యంత ముఖ్యమని అన్నారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసానికి, ఐక్యూ పెరగడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సైతం చదువుతో పాటు క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని గుర్తుచేశారు. క్రీడల వల్ల చదువు వెనుకబడుతుందనేది అపోహ మాత్రమేనని కొట్టిపారేశారు. పట్టుదల ఉంటే అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చనడానికి పారా- ఆర్చర్ షీతల్ దేవి ఒక గొప్ప ఉదాహరణ అని అన్నారు. చేతులు లేకపోయినా పాదాలతో విలువిద్యలో అద్భుతాలు సృష్టిస్తున్న ఆమెను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, విరాట్ కోహ్లీ వంటి గొప్ప క్రీడాకారులు సైతం వైఫల్యాలు ఎదురైనప్పుడు, అతి విశ్వాసం వీడి, తమ తప్పులను సమీక్షించుకొని తిరిగి రాణించారని గుర్తు చేశారు. విజయానికి స్థిరత్వం చాలా ముఖ్యమని స్వామి వివేకానంద చెప్పిన మాటలను ఉదహరించారు. తాను ఇటీవల గొలుగొండ మండలం గుండుపాల స్కూల్‌ను సందర్శించినప్పుడు, ఒక రెజ్లర్ బాలిక తన ప్రతిభను చూపిందని, ఆ అమ్మాయికి అవసరమైన క్రీడా పరికరాలను అందించి




ప్రోత్సహిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో ముందుకు సాగితే దేశానికి గర్వకారణంగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎంపికలకు 12 మండలాల నుండి 160 మందికి పైగా బాలికలు హాజరయ్యారు. వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖో-ఖో, చెస్, యోగా, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. డివిజనల్ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు, పాత విశాఖపట్నం జిల్లా పరిధిలోని ఐదు డివిజన్ల క్రీడాకారులతో తలపడి, రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికవుతారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ చింతకాయల రాజేష్, ధనిమి రెడ్డి మధు, రాజుల నాయుడు, ఇతర నాయకులు, 4 మండలాల ఎంఈఓలు, ఏపీఆర్ఈఐఎస్ ప్రిన్సిపాల్, 12 మండలాల ఫిజికల్ డైరెక్టర్లు హాజరయ్యారు. కోఆర్డినేటర్ రుతల శ్రీనివాస్ నాయుడు, అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ శ్రీమతి అచ్చియమ్మ, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఏ. బుల్లబ్బాయి తదితరులు కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చూసుకున్నారు.

# గణపర్తి యువతీ మిస్సింగ్

**మునగపాక, అక్టోబర్ 21, మేజర్‌న్యూస్:** మండలంలో గణపర్తి గ్రామానికి చెందిన చదరం తులసి లక్ష్మి, శ్రీను, దంపతుల కుమార్తె స్వరూప రాణి(14)కనిపించడం లేదని మునగపాక పోలీసులకు ఫిర్యాదు చేశారు ఎస్సై పి ప్రసాదరావు తెలిపిన వివరాలు ప్రకారం , గణపర్తి గ్రామం నివాసి, పోలీస్ స్టేషన్‌కు వచ్చి తన కుమార్తె చదరం స్వరూప రాణి, వయస్సు 14 సంవత్సరాలు, జడ్‌పిహెచ్ఎస్ గణపర్తి పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది అని (ఆదివారం) ఉదయం సుమారు 11:00 గంటల సమయంలో, 'ఒక ఫంక్షన్‌కు వెళ్తున్నాను' అని చెప్పింది. తన కుమార్తె ను ఆమె వెళ్లొద్దని చెప్పి ఇంటి పనుల్లో నిమగ్నమయ్యాగా మధ్యాహ్నం భోజనానికి ఇంటికి రాకపోవడంతో, మొదట ఆమె స్నేహితురాలి ఇంటికి వెళ్లి ఉంటుందని అనుకునినట్లు . సాయంత్రం నుండి వారి బంధువుల ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో వెతికినా, ఆమె కుమార్తె కనిపించలేదు అనే ఫిర్యాదు పై మునగపాక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ పి ప్రసాద్ రావు, మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.